నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ  సంపుటి: 11  సంచిక: 490  శుక్రవారం, 04 అక్టోబర్, 2024  పేజీలు - 8  వెల : 3/-









## రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి
# డిజిటల్ కార్డు

- గుర్తింపు కార్డు ద్వారానే ఇందిరమ్మ ఇళ్లు , పింఛన్లు ప్రభుత్వ పథకాలు అన్ని డిజిటల్ కార్డు ద్వారానే వస్తాయి
- కుటుంబ సభ్యుల సంఖ్య ఒక గ్రూప్ ఫోటో లాంటి వివరాలు మాత్రమే అడుగుతారు
- గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు
- రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్

రాష్ట్రంలో ఆధార్ కార్డు వలె ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రవాణా మరియు బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు లో భాగంగా గురువారం కరీంనగర్ నియోజకవర్గంలో తహేర్ కొండాపూర్ లో ఫ్యామిలీ డిజిటల్ కార్డు నమోదు కార్యక్రమాన్ని రవాణా మరియు బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. స్వయంగా తాహేర్ కొండాపూర్ గ్రామంలో పలు నివాసాలకు వెళ్లి వివరాలను మంత్రి పొన్నం ప్రభాకర్ నమోదు చేశారు.ఫ్యామిలీ డిజిటల్ కార్డులో కుటుంబ సభ్యుల సంఖ్య గుర్తింపు ఫోటో తదితర వాటి వివరాలు సేకరణ

# ఫ్యామిలీకి రక్షణ కవచంలా డిజిటల్ కార్డు

- కంటోన్మెంట్‌లో పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభించిన సీఎం
- ప్రజల సంక్షేమం కోసం వన్ స్టేట్ వన్ కార్డ్ పేరుతో ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ పథకాన్ని ప్రారంభించినట్లు సీఎం తెలిపారు.
- రేషన్ సరుకులు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు బంధు, రైతు బీమాకు ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఉపయోగపడుతుంన్నారు
- రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో నియోజకవర్గానికి రెండు చోట్ల దీన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు
- రేషన్ కార్డు, ఫ్యామిలీ డిజిటల్ కార్డు రెండూ వేర్వేరని అన్నారు.



తెలంగాణ ప్రజలకు ఒక్క కార్డుతోనే రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాలు అందాలన్న ఉద్దేశంతో ఫ్యామిలీ డిజిటల్ కార్డులను తీసుకువచ్చేందుకు సర్కార్ రెడీ అయింది. సికింద్రాబాద్‌లో సీఎం రేవంత్ ఈ పైలట్ ప్రాజెక్టును ప్రారంభించారు. సంక్షేమ పథకాలు అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే కాన్సెప్ట్‌తోనే ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. గత ప్రభుత్వ హయంలో రేషన్‌కార్డు కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగారన్నారు. అయినా అర్హులకు రేషన్ కార్డులు అందించలేదని విమర్శించారు. అందుకే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించి కాంగ్రెస్‌కు పట్టం కట్టారన్నారు. కొత్తగా రేషన్ కార్డులు లేకపోవడంతో అర్హులకు ప్రభుత్వ పథకాలు అందడం లేదన్నారు. ప్రతి పేదవాడికీ కార్డు అందించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం ఉందన్నారు. సంక్షేమ పథకాల అమలుకు డిజిటల్ కార్డులు అవసరమని దాని ఉపయోగాలని సీఎం వివరించారు. రేషన్ సరుకులు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు బంధు, రైతు బీమాకు ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఉపయోగపడుతుంన్నారు. ఈ కార్డు కుటుంబానికి రక్షణ కవచంలా పని చేస్తుందని చెప్పారు. కొత్తగా పెళ్లైన వారి, మృతి చెందినవారి వివరాలను కార్డులో సులభంగా అప్డేట్ చేయవచ్చునని అన్నారు. ఈ డిజిటల్ కార్డులో ఆరోగ్యపరమైన వివరాలు కూడా పొందుపరచనున్నట్లు చెప్పారు. గతంలో ఏ వైద్యం అందింది.. ఏ మందులు వాడారు అనేది డాక్టర్లకు సులభంగా అర్థమవుతుంది. రాష్ట్రంలో ఏ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లినా.. గత రిపోర్టులతో పని లేకుండా మీ కార్డు ద్వారా మెడికల్ హిస్టరీ మొత్తం తెలిసిపోతుందని అన్నారు. గ్రామాల నుంచి ఉపాధి కోసం పట్టణాలు, హైదరాబాద్ వంటి నగరాలకు వచ్చిన పేదలు తాము ఉన్న ప్రాంతంలోనే రేషన్ తీసుకునే వెసులుబాటు ఈ కార్డు ద్వారా కలుగుతుంది. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో నియోజకవర్గానికి రెండు చోట్ల దీన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు సరిదిద్దుతామని సీఎం రేవంత్ వెల్లడించారు. మొత్తం 30 ప్రభుత్వ శాఖల దగ్గర ఉన్న సమాచారాన్ని ఒకే క్లిక్, ఒకే చోట ప్రభుత్వ అధికారులకు ఈ పథకంతో అందుబాటులో రానుందని సీఎం రేవంత్ తెలిపారు. డిజిటల్ ఫ్యామిలీ కార్డుతో రేషన్ కార్డులు రద్దవుతాయనే ప్రచారం జరుగుతోందని.. అదంతా అవాస్తవమని చెప్పారు. రేషన్ కార్డు, ఫ్యామిలీ డిజిటల్ కార్డు రెండూ వేర్వేరని అన్నారు. వీటితో పాటు కొత్త రేషన్ కార్డులు కూడా జారీ చేయనున్నట్లు సీఎం రేవంత్ చెప్పారు.



## ఎస్సీ వర్గీకరణ విషయంలో రేవంత్ రెడ్డి జాప్యం చేస్తున్నారు

- సుప్రీం కోర్టుకు విరుద్ధంగా సీఎం రేవంత్ రెడ్డి వ్యవరిస్తున్నారు
- సుప్రీంకోర్టు తీర్పును సీఎం స్వాగతించారన్న మంద కృష్ణ
- తీర్పును అమలు చేయడంలో ఎందుకు శ్రద్ధ చూపడం లేదో అర్థం కావడం లేదని వ్యాఖ్య
- ఎస్సీ వర్గీకరణ చేసే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని సుప్రీంకోర్టు చెప్పిందన్న మంద కృష్ణ



## హెచ్‌సీఏలో 20 కోట్ల ఫ్రాడ్

- అజారుద్దీన్‌కు ఈడీ సమన్లు
- 2020 నుంచి 2023 వరకు హెచ్‌సీఏలో జరిగిన అక్రమాలపై ఉప్పల్ పోలీస్ స్టేషన్లో పలు ఫిర్యాదులు
- కాంగ్రెస్ నాయకుడికి దర్యాప్తు సంస్థ సమన్లు పంపడం ఇదే మొదటిసారి.
- నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈసీఆర్ నమోదు

# ఎమ్మెల్యే అనర్హత వేటు..
# స్టే ఇచ్చేందుకు నిరాకరణ

- తెలంగాణ హైకోర్టు మరో కీలక నిర్ణయం
- సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేయాలన్న అసెంబ్లీ సెక్రటరీ అభ్యర్థనను తిరస్కరించిన హైకోర్టు డివిజన్ బెంచ్
- నెల రోజులు క్రితం సెప్టెంబర్ 9న విచారణ సందర్భంగా అసెంబ్లీ సెక్రటరీకి, స్పీకర్‌కు సూచనలు చేసింది
- నెల రోజుల్లో నిర్ణయం తీసుకొని షెడ్యూల్‌ను బెంచ్ ముందు ఉంచాలని ఆదేశించింది.
- తదుపరి వాదనలు 24న వింటామన్న కోర్టు



హైదరాబాద్

తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు మరో కీలక పరిణామం జరిగింది. గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేయాలన్న అసెంబ్లీ సెక్రటరీ అభ్యర్థనను హైకోర్టు డివిజన్ బెంచ్ తిరస్కరించింది. స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ విషయంపై ఈనెల 24న వాదనలను వింటామని తెలిపింది. బీఆర్ఎస్ పార్టీ తరపున విజయం సాధించి అధికార కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి సహా పలువురు వేసిన పిటిషన్ హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. నెల రోజులు క్రితం సెప్టెంబర్ 9న విచారణ



## మార్పు మార్పు అంటూ
## కాంగ్రెస్ మోసం చేసింది

- పడిపోతున్న ప్రభుత్వ ఆదాయం.. పరిపాలనా వైఫల్యానికి నిదర్శనం
- పత్రికలో వచ్చిన కథనాన్ని ట్వీట్‌కు జత చేసిన కేటీఆర్
- అనుభవరాహిత్యం వల్లే ప్రభుత్వ ఆదాయం పడిపోతోందన్న కేటీఆర్
- సంపదను సృష్టించి పేదలకు పంచే తెలివి సీఎంకు లేకపోవడమే సమస్య అని వ్యాఖ్య



## జైలు ఖైదీల్లో కులవివక్ష సరికాదు

- జైళ్లలో కుల వివక్షపై సుప్రీం కోర్టు చారిత్రక తీర్పు
- అన్ని కులాలకు చెందిన ఖైదీలను మానవత్వంతో, సమానంగా చూడాలి
- పని విషయంలో సమాన హక్కు కల్పించాలి
- షెడ్యూల్డ్ కులాల ఖైదీలకే క్లీనింగ్ పనులు అప్పగించడం విస్మయం కలిగిస్తోంది

# యాదాద్రిలో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం





యాదాద్రి,వాస్తవ తెలంగాణ న్యూస్: యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. కొండపై కొలువై ఉన్న పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామి (శివాలయం) ఆలయం లో ఉదయం విఘ్నేశ్వర పూజ, స్వస్తివాచనం, రుత్విగ్వరణంతో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను ఆలయ అర్చకులు వైభవంగా ప్రారంభించారు. తొలిరోజు పూజల్లో ఆలయ ఈఓ భాస్కర్ రావు, చైర్మన్ నరసింహమూర్తి పాల్గొన్నారు. ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు ఉదయం అఖండ దీపారాధన, అంకురారోపణం, మండపారాధన, కలశ స్థాపన, శ్రీదేవి పూజ, మూలమంత్రజప, సప్తశతీ, లలితా పారాయణాలు నిర్వహించారు. సాయంత్రం నవావరణ పూజ, చతుష్ష ఉపచారయుక్త సహస్రనామార్చన, నీరాజన మంత్రపుష్పాలు, దేవీత్రికాల పూజలు శాస్త్రోక్తంగా జరిపారు.

# 5వ వార్డు విద్యానగర్ కాలనీలో బతుకమ్మ సంబరాలు.



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పట్టణంలోని 5వ వార్డు విద్యానగర్ కాలనీ ఆర్డీవో కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన బతుకమ్మ సంబరాలకు కాలనీ ఆడపడుచులు సాంప్రదాయ దుస్తులలో వచ్చి బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు , ఈ సందర్భంగా కాలనీ ఆడపడుచులు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా విద్య నగర్ కాలనీలో ప్రతి సంవత్సరం కాలనీ వాళ్లందరితో కలిసి ఘనంగా జరుపుకుంటామని బతుకమ్మ సంబరాలను జరపడం సంతోషకరమని అన్నారు. భారతీయ సంస్కృతిలో అనేక రకాల పండుగలు జరుపుతున్నప్పటికీ ఒక్క తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే పూల ద్వారా జరుపుకునే ఏకైక గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఆడపడుచులు పాల్గొన్నారు

# అక్రమ కట్టడాలను నిలిపివేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన మండల నాగమణి



Date: 03-10-2024

To,
The Municipal Commissioner,
Medchal Municipality,
Medchal Mandal, Medchal-Malkajgiri District.

Respected Sir/Madam,

Sub :Medchal-Malkajgiri District-Medchal-Mandal-Poodur Village-Sy.No.626, admeasuring Ac.1-3500 Gts-Civil suit vide O.S.No.774/2024 pending before III Addl. Junior Civil Judge at Medchal- Request to stop the illegal construction on disputed property-Regarding.

I, Mandala Nagamani W/o Late. Mandala Nandu Goud, Aged about 43 yrs, Occ : House Wife, R/o H.No. 2-71, Poodur Village, Medchal Mandal, Medchal-Malkajgiri District, humbly submit that Originally Mandala Pedda Raja Goud @ Pedda Rajaiah Goud S/o Malla Goud is the owner of the land bearing Sy.No.626, admeasuring Ac.1-3500 Gts, situated at Poodur Village, Medchal Mandal & District.

That the said Mandala Pedda Raja Goud @ Pedda Rajaiah Goud S/o Malla Goud had three sons namely 1. Mandala Mallaiah who is My father-in-law, 2.Mandala Pentaiah and 3. Mandala Rajulu Goud @ Mandala Raju Goud. That the said Mandala Pedda Raja Goud @ Pedda Rajaiah Goud S/o Malla Goud also died long back and the above said property is not partitioned between My father-in-law and his brothers namely 1.Mandala Pentaiah and 2. Mandala Rajulu Goud @ Mandala Raju Goud.

I further submit that My father-in-law Mandala Mallaiah S/o Late Mandala Pedda Raja Goud @ Pedda Rajaiah Goud, died on 25-06-2009 and during his life time he never sold his share in respect of said Sy.No.626 to one Kammari Ramulu.

I further submit that I recently came to know that one Kammari Ramulu created fabricated document and forged document and sold the above said land including the share of My father-in-law in respect of Sy.No.626 to one Velchala Rajasree W/o Thirumal Rao. Further said Velchala Rajasree sold admeasuring Ac.0-2000 Gts out of Ac.1-35 Gts to ... Food Grains Processors Rep.by Alamalakala Vishnu Murthy.

MEDCHAL MUNICIPALITY ..2..

మేడ్చల్ వాస్తవ తెలంగాణ. మేడ్చల్ మండలం పూడూరు గ్రామంలోని సర్వే నంబర్ 626లో చేపడుతున్న అక్రమ నిర్మాణాలను ఆపివేయాలని కోరుతూ గ్రామస్తురాలు మండల నాగమణి జిల్లా కలెక్టర్,మున్సిపల్ కమిషనర్ కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో ఆమె మాట్లాడుతూ గ్రామ పరిధిలో సర్వే నంబర్ 626లో ఒక ఎకరా 35గుంటల భూమి ఉందని తెలిపారు. ఈ స్థలంపై కోర్టులో కేసు నడుస్తుందని అన్నారు. అయినప్పటికీ ఈ స్థలంలో సమృద్ధి ఫుడ్ గ్రోసరీస్ ప్రతినిధి అలమలకల విష్ణుమూర్తి,వెలిచాల రాజశ్రీ లు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని వెల్లడించారు. ఈ అక్రమ నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని మండల నాగమణి జిల్లా కలెక్టర్,మున్సిపల్ మున్సిపల్ కమిషనర్ కు అందజేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మండల నాగమణి మాట్లాడుతూ స్థల వివాదం కోర్టు కేసు పెండింగ్ ఉండగా నిర్మాణాలు చేపట్టడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమ్మరి రాములు అనే వ్యక్తి నకిలీ పత్రాలను సృష్టించి వెలుచల రాజశ్రీకి 1.35 గుంటల స్థలాన్ని విక్రయించారని తెలియజేశారు. ఈ స్థలంలో నుండి వెలిచల రాజశ్రీ 1500 గజాలు అలమలకల విష్ణుమూర్తి కొనుగోలు చేశారని తెలిపారు. ఈ విషయంలో రెవెన్యూ,మున్సిపల్ అధికారులు సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# శివాలయ నిర్మాణానికి భారీ విరాళం



వాస్తవ తెలంగాణ,జిన్నారం: జిన్నారం మండల కేంద్రంలోని తాబేలు గుట్టపై నూతనంగా నిర్మిస్తున్న జీవన జ్యోతిర్లింగ శివాలయ నిర్మాణ పనులను బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్ రెడ్డి గురువారం భారీ విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి సుమారు రూ.6 లక్షల విలువగల పైకప్పు (స్లాబ్) వేయిస్తానని ఆలయ కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు.

# నాగారం చైర్మన్ చంద్రారెడ్డి సమక్షం లో సీసీ కెమెరాల నిర్వహణ గురుంచి సమీక్షా....



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ గురువారం రోజున నాగారం పురపాలక సంఘం కార్యాలయంలో చైర్మన్ కౌకుంట్ల చంద్రరెడ్డి అధ్యక్షతన సిసి కెమేరాల నిర్వహణ గురించి సమీక్షా నిర్వహించటం జరిగింది. ఈ సమీక్షలో భాగంగా చైర్మన్ కౌకుంట్ల చంద్రరెడ్డి మాట్లాడుతూ ఇంతకు ముందు సిసి కెమేరాల నిర్వహణ చేసిన ఏజెన్సీ తో ఎప్పటికీ అప్పుడు నిర్వహణ పనులు చేయించాలని ప్రతి వారము చేసినా పనికి సంబంధించినా రిపోర్టు సంబంధిత అధికారులకు ఇవ్వాలని ఇలా చేస్తే దొంగతనాలు అరికట్టవచ్చని కీసర సిఐ వెంకటయ్య సూచించడం జరిగింది. ఈ కార్యక్రమములో కమిషనర్ ఏ.నాగమణి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధర్శనం రఘు,సిఐ వెంకటయ్య, మేనేజర్ చంద్ర శేఖర్ పాల్గొనడం జరిగింది.

# ఎం ఎన్ రెడ్డి కాలనీ ఫేస్ -1 లో పర్యటించిన వాటర్ వర్క్స్ అధికారులు



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు సీవరేజ్ పైప్ లైన్ల వ్యర్థాల తొలగింపు మరియు ఇంటింటా ఇంకుడు గుంత నిర్మాణం కోసం వాటర్ వర్క్స్ అధికారులు చేపట్టిన 90 రోజుల ప్రత్యేక కార్యాచరణ లో భాగంగా జీడిమెట్ల డివిజన్ పరిధిలోని ఎం.ఎన్ రెడ్డి కాలనీ ఫేస్ -1 లో వాటర్ వర్క్స్ అధికారులు పర్యటించి సమస్యలు తెలుకున్నారు. భూగర్భ జలాలను పెంచడానికి ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి అని అధికారులు కాలనీ వాసులకు సూచించారు. ఈ సందర్భంగా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సంపత్ గౌడ్ కాలనీ లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అధికారులు వెంటనే స్పందించి వారి సిబందిని పిలిచి సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో వాటర్ వర్క్స్ %ణ+వీ% రాజేష్, మేనేజర్ శివప్రసాద్, ఎం.ఎన్ రెడ్డి కాలనీ ఫేస్ -1 వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సంపత్ గౌడ్, జనరల్ సెక్రటరీ రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, అడ్వైసర్ సత్యరామ్, అసోసియేషన్ సభ్యులు జనార్దన్, రమేష్ మరియు వాటర్ వర్క్స్ సిబంది పాల్గొన్నారు.

# హరీష్ రావుకు ఘన స్వాగతం పలికిన మాజీ జెడ్పిటిసి

పటాన్ చెరువు,వాస్తవ తెలంగాణ: ఫార్మాసిటీకి వ్యతిరేకంగా నిర్వహించే రచ్చబండ కార్యక్రమానికి వెళ్తున్న హరీష్ రావును పటాన్చెరువు మండలం ఇస్నాపూర్ ఎక్స్ రోడ్ వద్ద బిఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పటాన్ చెరువు మాజీ జెడ్పిటిసి గడిల శ్రీకాంత్ గౌడ్ ఘనంగా సన్మానించారు.



# ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలి సిపిఎం.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.... సంగారెడ్డి జిల్లా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజ్ డిమాండ్ చేశారు. సంగారెడ్డి లో పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని సిపిఎం పేదల పక్షాన పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. పేదలకు ఇస్తామన్నా హామీలు ఒకటి కూడా నెరవేరలేదని ఆయన తెలిపారు, నిత్యం ప్రజల్లో ఉండే సిపిఎం పార్టీ ఏం లేనటువంటి పార్టీలకు పండ్లు ఇవ్వడం ఏందని ఆయన ప్రశ్నించారు. అమలు చేస్తామని ఏడాదులు గడుస్తున్నా ఏ అమలు చేయకపోతే రైతులు ఏమైతారు కార్మికులు ఏమైతారని ఆయన డిమాండ్ చేశారు. చిన్న చెల్లి మాటలకు పెద్ద ఎత్తున మాట్లాడుకోవడం మీయొక్క ప్రభుత్వానికి అలవాటని ఆయన తెలిపారు. అసలు నాగార్జున ఎవరు సమంత ఎవరు కొండ సురేఖ ఎవరు వారు గురించి మాటల యుద్ధం సోషల్ మీడియాలో గాని పేపర్లలో గాని ఎందుకు రాస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ప్రజలను విడిచిపెట్టి లేనిపోని విషయాలు ముందుకు వేసుకొని ప్రజలు వీటిని మర్చిపోతారని నమ్మకంతో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన తెలిపారు. సిపిఎం పేదల పక్షాన పోరాటం చేస్తుందని పేర్కొన్నారు సమావేశంలో అధిక సంఖ్యలో సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల రాస్తారోకో సంగారెడ్డిలో.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... నాంపల్లి కోర్టు న్యాయవాది ఎండి అబ్దుల్ కలీం పై పోలీసుల దాడిని నిరసిస్తూ సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ పిలుపుమేరకు గురువారం సంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు తమ విధులను బహిష్కరించారు. న్యాయవాదులపై దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అసలు న్యాయవ్యవస్థ ఎక్కడ వెళుతుంది ఏం చేస్తుంది అనే ప్రశ్న అర్థం గా మారిందని ఆయన డిమాండ్ చేశారు. పోలీసులు విచక్షణారహితంగా న్యాయవాదులపై దాడి చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు, ప్రతి విషయంలో పోలీసులు ముందుండి నడిపించడం ఏమిటని న్యాయవాదులకు అలాంటి గౌరవం కూడా లేదని ఆయన గురువారం సంగారెడ్డి జిల్లా కోర్టు ఆధ్వర్యంలో వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వము పోలీసులను పెట్టుకొని నడుపుతుందా? ప్రజలకు మేలు చేద్దామని నడుపుతుందా అని సమస్య తలెత్తుతుందని ఆయన ఎద్దేవ చేశారు. ప్రతి పేదవాడికి గ్యాస్ ఇల్లు పెన్షన్ రైతుబంధు దళిత బంధు బీసీ బందులు అన్ని ఇస్తామని చెప్పి అన్ని మర్చిపోయి హైడ్రా మల్ల ప్రశ్నించిన న్యాయవాదులను పోలీసులపై దాడి చేయించడం ఇది విమర్శ నాత్మకంగా ఉందని తెలిపారు. మరి ఏ న్యాయవాదిపై దాడి జరిగిన కోర్టులు అన్ని బందు పెట్టి మేము కూడా ఇళ్లలో ఉంటామని ఆయన తెలిపారు.

# ఎమ్మెల్యే కేపీ వివేకానంద కి వినతి పత్రం అందజేసిన బి ఆర్ ఎస్ నాయకులు

కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నాలుగు డివిజన్లు మరియు గాజులరామారం సర్కిల్ అనుసంధానం అయిన షాపూర్ నగర్ చౌరస్తా(ఉషోదయ సర్కిల్) లో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు సంబంధించిన ప్రభుత్వ పరమైన అన్ని అనుమతులు ఇప్పించి విగ్రహ ఏర్పాటుకు తోడ్పాటు కాగలరని ఎమ్మెల్యే కేపీ వివేకానంద కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్ , డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ రుద్ర అశోక్ , పోలే శ్రీకాంత్ పాల్గొన్నారు.



# ఒరిజినల్ సర్టిఫికెట్లను తప్పకుండా పరిశీలించాలి జిల్లా కలెక్టర్.



డీఎస్సీ అభ్యర్థుల ప్రతి ఒరిజినల్ సర్టిఫికెట్ను క్షుణంగా పరిశీలించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ అల్లూరు క్రాంతి ఆదేశించారు సంగారెడ్డి లోని సెయింట్ ఆంథోనీ పాఠశాలలో బీఎస్సీ అభ్యర్థుల ద్రోపత్రాలను పరిశీలన కేంద్రాన్ని గురువారం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ఇలాంటి లోపాలు ఉన్నా సహించేది లేదని హెచ్చరించారు. ఎవరైనా డీఎస్సీ సర్టిఫికెట్లను దొంగ సర్టిఫికెట్లను తెచ్చిన వారికి శిక్ష అవులుగా ప్రకటిస్తామని ఆమె తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి ధోపత్రాలను పరిశీలించి కేంద్రాన్ని ఉన్నటువంటి ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఎవరు వచ్చిన వారికి స్థానం కల్పించాలని ఆమె తెలిపారు. చాలా సంవత్సరాల తర్వాత డీఎస్సీ నిర్వహించడం వలన ప్రతి సర్టిఫికెట్లను వెరిఫై చేసి లోపాలను గుర్తించి లోపాలు ఉన్నచో సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఆర్డీవో కార్యాలయంలో రైతులతో సమావేశం




వాస్తవ తెలంగాణ,పటాన్ చెరువు: ట్రిపుల్ ఆర్ భూములు కోల్పోతున్న రైతులతో జిల్లా రెవెన్యూ అధికారులు ప్రత్యేక సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయంలో ఆయా బాధిత రైతులతో ఆర్డిఓ అధికారి అభిప్రాయ సేకరణ నిర్వహించారు. కార్యక్రమంలో రెవెన్యూ శాఖల అధికారులు రైతులు పాల్గొన్నారు.

## డ్రైనేజీలో చెత్త చెదారం తొలగింపు: కార్పొరేటర్



వాస్తవ తెలంగాణ,పటాన్ చెరువు: సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం శ్రీనివాస్ నగర్ కాలనీలో డివిజన్లో 90 రోజుల వరకు డ్రైనేజీ పైప్ లైన్ లో చెత్త చెదారం తొలగించడానికి జలమండలి విభాగం ద్వారా డిసిల్టింగ్ కార్యక్రమాన్ని గురువారం రామచంద్రపురం కార్పొరేటర్ బూరగడ్డ పుష్పా నగేష్ స్థానిక వర్తక సంఘం నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ అభిషేక్, వర్తక సంఘ నాయకులు తదితరులు ఉన్నారు.

# బాలాత్రిపుర సుందరి దేవి అలంకారంలో భద్రకాళి అమ్మవారు



గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ: జిల్లాలోని ప్రసిద్ధ శైవ క్షేత్రమైన గుమ్మడిదల మండలంలోని బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయంలో గల భద్రకాళి అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో మొదటిరోజు భద్రకాళి అమ్మవారు బాలాత్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.

# ఫ్యామిలీ డిజిటల్ సర్వే ను పరిశీలించిన ప్రత్యేక అధికారి

జిన్నారం,వాస్తవ తెలంగాణ: జిన్నారం మండలం మంగంపేట గ్రామంలో ఫ్యామిలీ డిజిటల్ సర్వేను జిల్లా ప్రత్యేక అధికారి హరిచందన గురువారం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ఫ్యామిలీ డిజిటల్ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా చేయాలని అధికారులకు సూచించారు. ఫోటోల కోసం ఎవరిని ఒత్తిడి చేయవద్దని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



# ఆరోగ్య పరిస్థితిపై మాజీ మంత్రి పరామర్శ



రామచంద్రపురం,వాస్తవ తెలంగాణ: రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ అంజయ్య సతీమణిని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గురువారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, నాయకులు ఆదర్శ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇసోజిపేటలో డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే



వాస్తవ తెలంగాణ న్యూస్ పుల్కల్ ప్రతినిధి రవికుమార్. సంగారెడ్డి జిల్లాలోని డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే నిర్వాహణలో భాగంగా ఇసోజిపేట ప్రతి కుటుంబానికి డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే పైలట్ ప్రాజెక్టుగా చేపట్టడంలో భాగంగా ఆందోల్ ఆర్డిఓ మరియు పుల్కల్ తాసిల్దార్ పుల్కల్ ఎంపీడీవో మాట్లాడుతూ అక్టోబర్ మూడవ తేదీ ఉదయం నుంచి పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఎలాంటి లోపాలు లేకుండా డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే క్షేత్రస్థాయి (డోర్ టు డోర్) తిరుగుతూ సర్వే ప్రారంభించారు ముందుగా గ్రామంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే నిర్వహించడం జరిగిందని ఆర్డీవో అన్నారు, తద్వారా గ్రామంలో ఉన్న ప్రజలందరూ వారి వారి కుటుంబ సభ్యులకు తెలియపరచుకొని ఆధారాలతో సిద్ధంగా ఉన్నారన్నారు' దీనివలన సర్వే సులభతరం అవుతుందన్నారు, ఫ్యామిలీ డిజిటల్ కార్డులో ఏ అంశాలను పొందుపరచాలన్న వివరాలను అక్టోబర్ 3 నుండి 7వ తేదీ వరకు ఐదు రోజుల పాటు నిర్వహించే ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేలో కుటుంబ సభ్యుల వివరాల నమోదు మార్పు చేర్పుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి కుటుంబానికి డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే నిర్వహణ లో ఎలాంటి సమస్యలు తలెత్తిన తమకు తెలియజేయాలని ఆర్డిఓ అన్నారు ఈ కార్యక్రమంలో పుల్కల్ తాసిల్దార్ మరియు పుల్కల్ ఎంపీడీవో ఆనంద్ మేరీ మరియు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు,

## సర్వే సరిగ్గా చేయాలి ఆర్ డి ఓ



వాస్తవ తెలంగాణ న్యూస్ పుల్కల్ ప్రతినిధి రవికుమార్: సంగారెడ్డి జిల్లాలోని డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే నిర్వాహణలో భాగంగా ఇసోజిపేట ప్రతి కుటుంబానికి డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే పైలట్ ప్రాజెక్టుగా చేపట్టడంలో భాగంగా ఆందోల్ ఆర్డిఓ మరియు పుల్కల్ తాసిల్దార్ పుల్కల్ ఎంపీడీవో మాట్లాడుతూ అక్టోబర్ మూడవ తేదీ ఉదయం నుంచి పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఎలాంటి లోపాలు లేకుండా డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే క్షేత్రస్థాయి (డోర్ టు డోర్) తిరుగుతూ సర్వే ప్రారంభించారు ముందుగా గ్రామంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే నిర్వహించడం జరిగిందని ఆర్డీవో అన్నారు, తద్వారా గ్రామంలో ఉన్న ప్రజలందరూ వారి వారి కుటుంబ సభ్యులకు తెలియపరచుకొని ఆధారాలతో సిద్ధంగా ఉన్నారన్నారు' దీనివలన సర్వే సులభతరం అవుతుందన్నారు, ఫ్యామిలీ డిజిటల్ కార్డులో ఏ అంశాలను పొందుపరచాలన్న వివరాలను అక్టోబర్ 3 నుండి 7వ తేదీ వరకు ఐదు రోజుల పాటు నిర్వహించే ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేలో కుటుంబ సభ్యుల వివరాల నమోదు మార్పు చేర్పుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి కుటుంబానికి డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే నిర్వహణ లో ఎలాంటి సమస్యలు తలెత్తిన తమకు తెలియజేయాలని ఆర్డిఓ అన్నారు ఈ కార్యక్రమంలో పుల్కల్ తాసిల్దార్ మరియు పుల్కల్ ఎంపీడీవో ఆనంద్ మేరీ మరియు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు,

# శ్రీ శక్తి అపార్ట్మెంట్ లో ఘనంగా జరిగిన బతుకమ్మ వేడుకలు




కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పద్మనగర్ ఫేస్ 2 రోడ్ నెంబర్ 21 శ్రీ శక్తి అపార్ట్మెంట్ లో భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. శ్రీ శక్తి అపార్ట్మెంట్ లో ఉన్న మహిళలందరూ బతుకమ్మలు తయారు చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశ సాంప్రదాయాలను తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు ఘనంగా మొదలయ్యాయి. ఆశ్వయుజ మాసంలో భాద్రపద అమావాస్య రోజు నుంచి బతుకమ్మ సంబురాలు మొదలవుతాయి. తొలిరోజు (అక్టోబర్ 2) ఎంగిలిపూల బతుకమ్మతో పండుగ వేడుకలు మొదలవుతాయి తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ వేడుకలను జరుపుకుంటారు, తెలంగాణ ఆడపడుచులు. నిన్న ఎంగిలిపూల బతుకమ్మను తయారు చేసి ఆడి పాడిన మహిళలు రెండో రోజు అటుకుల బతుకమ్మను తయారు చేస్తారు. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నాడు అటుకులు బతుకమ్మను జరుపుకుంటారు. ముఖ్యంగా ఈ బతుకమ్మను చిన్నపిల్లలు చేస్తుంటారు. అలాగే అటుకులను నైవేద్యంగా సమర్పిస్తారు. అటుకులు నైవేద్యంగా ఇవ్వడం వల్లే ఈ పండుగకు అటుకుల బతుకమ్మ అనే పేరువచ్చిందని చెబుతుంటారు మన పెద్దలు. ఆ రెండు పూలు ఎంతో ముఖ్యం... బతుకమ్మ పండుగ రెండో రోజు అవడంతో రెండు వరుసలతో బతుకమ్మను పేరుస్తారు మహిళలు. ఉదయాన్నే లేచి తలంటు స్నానం ఆచరించి... ఇళ్లను శుభ్రం చేసిన తరువాత బతుకమ్మ కోసం తెచ్చిన పూలతో అటుకుల బతుకమ్మను పేరుస్తారు. ఈ బతుకమ్మ తయారీలో తంగేడు, గునుగు పూలు చాలా ముఖ్యమైనవి. ఈ పూవులను తప్పని సరిగా ఉండేటట్లు చేసుకుంటారు మహిళలు. బతుకమ్మను పేర్చిన తరువాత గౌరమ్మను కూడా చేస్తారు. ఈరోజు బతుకమ్మ వేడుకల్లో పెద్దలకంటే పిల్లలే సందడిగా జరుపుకుంటారు. అలాగే ఈరోజు నైవేద్యంగా అటుకలను సమర్పిస్తారు కాబట్టే అటుకుల బతుకమ్మ అని పేరు వచ్చిందని నానుడి. బతుకమ్మ చుట్టూ చిన్నారులు ఆడి పాడిన తర్వాత వారికి ఎంతో ఇష్టమైన బెల్లం, అటుకులను పంచిపెడతారు పెద్దలు. వాటిని ఎంతో ఇష్టంగా తింటారు చిన్న పిల్లలు. అనంతరం మహిళలు వాయినాలు ఇచ్చిపుచ్చుకుంటారు అని అన్నారు.

# డిజిటల్ కార్డుల సర్వేలు సమగ్రతకు ప్రాధాన్యం సంగారెడ్డి జిల్లా కలెక్టర్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.... డిజిటల్ కార్డుల సర్వేలో సమగ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ వల్లూరు ప్రాంతీ యం ఆదేశాలు జారీ చేశారు. కంది మండలం తోపుగొండ గ్రామంలో సమగ్ర డిజిటల్ సర్వేను గురువారం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ కుటుంబానికి సంబంధించిన ప్రతి సమాచారాన్ని డిజిటల్ కార్డు సర్వేలో నమోదు చేయాలని తెలిపారు. అక్కడ ఉన్నటువంటి గ్రామస్తులు డిజిటల్ సర్వే అంటే ఏంది? ఉన్న ఆధార్ కార్డులు ఎటు పోవాలి ఉన్నటువంటి రేషన్ కార్డు ఎక్కడ ఇవ్వాలి అని కలెక్టర్ ను ప్రశ్నించారు. ప్రశ్నలు అన్నిటికి ఒకటే సమాధానం కలెక్టర్ గారు ఈ యొక్క డిజిటల్ కార్డులో అన్ని ఉంటాయని నమోదు చేసుకొని ఉండాలని సర్వే తప్పకుండా చేయాలని ఆమె తెలిపారు. ప్రతి ఒక్క ప్రభుత్వం వచ్చి ప్రతి ఒక్క సర్వే అంటూ రైతులను ఆగం చేస్తున్నారని అక్కడ ఉన్నటువంటి రైతులు మండిపడ్డారు. ఈ యొక్క కార్యక్రమంలో తాసిల్దార్ విజయలక్ష్మి ఎంపీడీవో మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# సర్వే సరిగ్గా చేయాలి..

**– మెదక్ మున్సిపల్ పరిధిలో సర్వే తీరును పరిశీలించిన నోడల్ అధికారి ఆర్డీవో రమాదేవి**



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించే విధంగా ప్రభుత్వం జారీ చేయనున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం జరుగుతున్న సర్వే పూర్తి స్థాయిలో నిర్వహిస్తున్నట్లు నోడల్ అధికారి ఆర్డీవో రమాదేవి తెలిపారు.గురువారం మెదక్ మున్సిపల్ పరిధిలో ఎంపిక చేసిన కుటుంబాలలో. ఈరోజు నుండి 7 వ తేదీ వరకు జరిగే డిజిటల్ కార్డు జారీ ప్రక్రియ కి సంబందించిన సర్వే ను గురువారం మున్సిపాలిటీ పరిధిలో ని ఆర్డిఓ రమాదేవి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి సర్వే చేస్తున్న అధికారులతో మాట్లాడుతూ... కుటుంబంలో ఉన్న వ్యక్తుల పేరు, జెండర్, పుట్టిన తేదీ, వయసు, కుటుంబ పెద్దతో ఉన్న సంబంధం, ఆధార్ నంబర్, అడ్రస్ తదితర వివరాలన్నీ పక్కాగా... ఏ ఒక్కటి మిస్ కాకుండా నమోదు చేయాలన్నారు ప్రతిరోజు కనీసం 50 కుటుంబాలలో సర్వే అయ్యేలా చూడాలన్నారు ప్రభుత్వ ఆదేశాల మేరకి నిర్ణీత గడువులోగా సర్వే పూర్తి కావాలన్నారు ఈ సందర్భంగా...సర్వే చేస్తున్న బృందాల వారికి తగు సూచనలను ఇచ్చారు ఈ కార్యక్రమం లో సంబంధిత తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు

# కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో చేసింది తప్పులు.. అప్పులే..

-మొదటిపేజీ తరువాయి

ధ్వజమెత్తారు.

**హైడ్రాపై అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు ఏం చేశారు**

అందుకే ప్రజలు కేసీఆర్ ఉద్యోగం ఊడగొట్టారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఉద్యోగ నియామకాలు చేపట్టామని స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరాన్ని కాపాడాలన్న ఉద్దేశంతోనే హైడ్రా, మూసీ ప్రాజెక్టులను తీసుకువచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. కిరాయి మనుషులతో బీఆర్ఎస్ నేతలు చేసే హడావుడి తెలంగాణ సమాజం గమనిస్తోందని చెప్పారు. పదేళ్లు బీఆర్ఎస్ నేతలు దోచుకున్న సొమ్ము వాళ్ల పార్టీ ఖాతాలో రూ.1500 కోట్లు మూలుగుతున్నాయని. విమర్శించారు. అందులోంచి రూ.500 కోట్లు మూసీ ప్రాంత పేదలకు పంచి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. ప్రత్యామ్నాయం ఏం చేయాలో చెప్పాలని అన్నారు. ప్రభుత్వం వినడానికి సిద్ధంగా ఉందని అన్నారు. హైడ్రాపై అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు ఎందుకు మాట్లాడలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

**వారి ఫామ్‌హౌస్‌లను కాపాడుకుంటున్నారు..**

"మూసీ మురుగులో బతుకుతున్న పేదలకు ఇళ్లు, రూ.25 వేలు ఇచ్చి వారి ఆత్మగౌరవాన్ని పెంచుతున్నాం. బీఆర్ఎస్ నేతల ఫాంహౌస్‌లను కాపాడుకోవడానికే పేదల ముసుగు అడ్డం పెట్టుకుంటున్నారు. మాజీ మంత్రి కేటీఆర్ అక్రమంగా నిర్మించిన ఫాంహౌస్‌లు కూల్చాలా వద్దా? మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముగ్గురు కొడుకులకు ఫామ్ హౌస్‌లు ఉన్నాయి. వాటిని కూలగొట్టాలా వద్దా..? ఫాంహౌస్‌లు కూలుతాయనే పేదలను అడ్డు పెట్టుకుంటున్నారు. నల్లచెరువులో, మూసీనది ఒడ్డున ప్లాట్లు చేసి అమ్మింది బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాదా..? 20ఏళ్లు ప్రజల్లో తిరిగినవాన్ని నాకు పేద ప్రజల కష్టాలు తెలియదా? మూసీని అడ్డు పెట్టుకుని ఎంతకాలం తప్పించుకుంటారు..? జవహర్ నగర్‌లో 1000 ఎకరాలు ఉంది... రండి పేదలకు పంచి ఇందిరమ్మ ఇళ్లు కట్టిద్దాం. ఇక్కడి ఎంపీ ఈటల రాజేందర్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దగ్గర నుంచి ఏం తీసుకువస్తారో చెప్పాలి. సబర్మతి రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేయొచ్చు కానీ.. మూసీని అభివృద్ధి చేయొద్దా ఈటలా? కేటీఆర్, హరీశ్‌రావులు మాట్లాడిన జిరాక్స్ కాపీ తీసుకుని ఈటల మాట్లాడుతున్నారు. పార్టీ మారినా ఈటలకు పాత వాసనలు పోలేదు. మూసీ పరివాహక ప్రాంతాల పేదలకు ఇళ్లు తీసుకురావడానికి మోదీ దగ్గరకు వెళ్దాం రండి... నాకు రావడానికి ఎలాంటి భేషజాలు లేవు.. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు రావాలి. నగరంలో చెరువులు, ఆక్రమణల లెక్క



తీద్దాం రండి... వందలాది గొలుసుకట్టు చెరువులు ఆక్రమణకు గురయ్యాయి. దీంతో వరదలు వచ్చి లక్షలాది కుటుంబాలు ఆగమవుతున్నాయి.." అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

**భాగ్యనగరానికి మంచిభవిష్యత్‌ను అందిస్తాం..**

"ఇప్పటికే చెరువులు, నాళాలు మూసుకుపోయాయి.. ఇలాగే చూస్తే.. ఇంకొన్నాళ్లకు మూసీ కూడా మూసుకుపోతుంది.. రాజకీయాల్లో నాకు లోటు తెలియక కాదు.. భాగ్యనగరానికి మంచిభవిష్యత్‌ను అందించేందుకే మా చర్యలు.. పేదల దుఃఖం నాకు తెలుసు.. పేదవాడి కన్నీళ్లు చూడాలని మేం కోరుకోవడంలేదు. ప్రతీ పేదవాడికి ప్రత్యామ్నాయం చూపించడమే మా ప్రభుత్వ ఉద్దేశం.. చెరువులు, నాళాలు, మూసీ ఆక్రమణలు తొలగించాల్సిందే... పేదలకు ఎలా న్యాయం చేద్దామో మీరు చెప్పండి... మీ పదేళ్ల పాలన దోపిడీకే పనికి వస్తుందా...? పదేళ్లు పాలించామని, అనుభవం ఉందని చెబుతున్న వారు పేదలకు ఏం చేద్దామో చెప్పాలి. మొత్తం మంత్రివర్గాన్ని తీసుకువస్తా.. మోదీ వద్దకు తీసుకెళ్లి ఈటల రాజేందర్ రూ.25వేల కోట్లు నిధులు ఇప్పించగలరా... ఇళ్లు లేని పేదలకు ఇళ్లు ఇవ్వడం నేరమా? విషాన్ని దిగమింగుతున్న నల్లగొండ ప్రజలను కాపాడాలని అనుకోవడం తప్పా. మీకు ఓటు వేయనందుకు నల్లగొండ ప్రజలను చంపేయాలని చూస్తారా? మీలాంటి వారి కోసం బుల్డోజర్లు అవసరం లేదు. రాజకీయాల కోసం మూసీ ప్రాజెక్టు చేపట్టలేదు.. హైదరాబాద్ భవిష్యత్ కోసమే మేం ఈ ప్రాజెక్టు చేపడుతున్నాం. సంచులు తీసుకున్నవారికే సంచుల గురించి తెలుస్తుంది.. ఇళ్లు తొలగిస్తే ఎవరైనా సంచులు ఇస్తారా? తిట్లు తప్పా. దోపిడీ సొమ్ముతో కేటీఆర్ అడ్డగోలు పనులు చేస్తే ప్రజలు క్షమించరు" అని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు.

**బావ, బామర్దుల అక్రమాలు బయటకు తీస్తాం**

బీఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు సీఎం రేవంత్‌రెడ్డి. మూసీ అభివృద్ధిని అడ్డుకుంటున్న కారు పార్టీ నేతల బాగోతాలను బయటపెట్టారు. జన్వాడ, అజీజ్‌నగర్ ఫామ్‌హౌస్‌లు అక్రమ నిర్మాణాలు కాదా అంటూ ప్రశ్నించారు. సబితా ఇంద్రారెడ్డి ఆస్తుల గురించి అందరికీ తెలుసని, ఎంపీ ఈటెల రాజేందర్‌కు పాత పార్టీ వాసన పోలేదన్నారు.మూసీ ప్రక్షాళనను బీఆర్ఎస్ నేతలు అడ్డుకోవడాన్ని తూర్పారబట్టారు సీఎం రేవంత్ రెడ్డి. మూసీ అభివృద్ధి విషయంలో అవసరమైతే అఖిలపక్షం ఏర్పాటు చేస్తామని మీరు రావాలని అన్నారు. చెరువు భూములను ప్లాట్లు చేసి అమ్ముకున్నది బీఆర్ఎస్ పార్టీ కాదా అంటూ ప్రశ్నించారు. ఆక్రమణలు తొలగిస్తే సంచులు ఎలా వస్తాయని, తీసుకున్నవారికే వాటి గురించి తెలియాలని కేటీఆర్‌కు చురకలు అంటించారు. సికింద్రాబాద్ సిక్ విలేజీ ప్రాంతంలోని హాకీ మైదానంలో కుటుంబ గుర్తింపు, డిజిటల్ కార్డు పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం, పేదలకు అన్యాయం జరిగిందంటూ బీఆర్ఎస్ నేతలు ఏడుస్తున్నారని అన్నారు.రాష్ట్రాన్ని దోచుకున్న నిధులు బీఆర్ఎస్ ఖాతాలో రూ.1500 కోట్లు ఉన్నాయని, అందులో రూ.500 కోట్లు మూసీలో ముంపునకు గురైనవారికి పంచిపెట్టాలన్నారు. హైడ్రాపై అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు ఆరోజు సూచనలు ఎందుకు చేయలేదని సూటిగా ప్రశ్నించారు. కేటీఆర్, హరీశ్‌రావు, సబిత కుమారుల ఫామ్‌హౌజ్‌లు కూల్చాలా వద్దా? మీరే చెప్పాలంటూ ప్రజలను ప్రశ్నించారు.మూసీ నదిని అడ్డుపెట్టుకుని ఫామ్‌హౌజ్‌లు కాపాడుకోవాలని బీఆర్ఎస్ నేతలు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు ముఖ్యమంత్రి. హైదరాబాద్‌ను ఎలా కాపాడుకోవాలో ఆలోచించకుండానే పనులు చేస్తున్నామా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రోజు తప్పించుకున్నా ఏదో ఒకరోజు మీ భరతం పడతామన్నారు. మూసీ పేదలకు డబుల్ బెడ్‌రూంలు ఇవ్వాలా? వద్దా? అనేది ప్రతిపక్షాలు చెప్పాలని వ్యాఖ్యానించారు.సోషల్ మీడియాలో కిరాయి మనుషులతో బావాబామ్మర్దులు హరీశ్‌రావు, కేటీఆర్‌లు హడావిడి చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. పదేళ్లు రాష్ట్రానికి దోచుకున్న బీఆర్ఎస్ నేతలు, ఫామ్‌హౌజ్‌లు కాపాడుకోవడానికే హైడ్రాకు, మూసీ ప్రక్షాళనకు అడ్డుపడుతున్నారని దుయ్యబట్టారు. మూసీ ఒడ్డున జీవచ్ఛవంలా బతుకుతున్నవారిని ఆదుకుంటుంటే.. అడ్డుపడతారా? అని దుయ్యబట్టారు.

# బీఆర్ఎస్, బీజేపీ మధ్య ఒప్పందాలు జరిగాయి

మెదక్ : బీఆర్ఎస్, బీజేపీలపై మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు చేశారు. కవిత కోసం బీఆర్ఎస్, బీజేపీ మధ్య ఒప్పందాలు జరిగాయని.. అందుకే ఆమె బెయిల్‌పై బయటకు వచ్చారన్నారు. గురువారం నాడు గజ్వేల్ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొండా సురేఖ, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన మంత్రి కొండా సురేఖ.. బీఆర్ఎస్, బీజేపీలపై తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు.

**కొండా సురేఖ కామెంట్స్..**

'గజ్వేల్ ప్రజలు అనుకుంటే ఏదైనా సాధిస్తారని నమ్మకం ఉంది. మెదక్ ఎంపీ అభ్యర్థిగా బీజేపీని గెలిపించేందుకు బీఆర్ఎస్.. బీజేపీతో చీకటి ఒప్పందం చేసుకుంది. ఎంపీలుగా బీజేపీని గెలిపిస్తామని, కవితని వదిలిపెట్టాలని ముందే అమిత్ షాతో ఒప్పందం చేసుకున్నారు. ప్రజలకు ఏ విధంగా సేవ చేయాలా అని మేము చూస్తుంటే.. బీఆర్ఎస్ పార్టీ మాత్రం ప్రజలను తప్పు దారి పట్టిస్తోంది. సోషల్ మీడియా ద్వారా తప్పుడు వార్తలు, రాతలు రాపిస్తూ కేటీఆర్ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాల్సిన ప్రతిపక్షం ఇంతవరకు నియోజకవర్గం లో కానీ, అసెంబ్లీలో కానీ అడుగుపెట్టలేదు. గజ్వేల్ ఎమ్మెల్యే ఉన్నాడా లేడా అనేది ప్రశ్నగా ఉంది. కేసీఆర్ కనపడట్లేదు



అని పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు ఇవ్వాలి. కేసీఆర్‌ను పక్కన పెట్టి.. ప్రజా సొమ్మును దోచుకొని.. ప్రజలలో బీఆర్ఎస్‌పై నమ్మకం పోయేలా చేసింది కేటీఆర్. మొన్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి కారణం కేటీఆర్. ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాలి కానీ అడ్డుపడితే ఊరుకునేది లేదు.' అని అంటూ విపక్షాలకు మాస్ వార్నింగ్ ఇచ్చారు మంత్రి.

**హామీలన్నీ అమలు చేస్తాం..: తుమ్మల**

తల తాకట్టు పెట్టి అయినా రైతాంగానికి అండగా ఉంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. త్వరలోనే రూ. 2 లక్షల రుణ మాఫీనీ పూర్తిచేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వాలు రైతు రుణమాఫీపై మాట కూడా మాట్లాడలేదు. దేశంలో ఏ రైతు పండించని పంటలు మన రైతులు పండిస్తున్నారు. ప్రతి గింజను మార్కెట్ ధర కంటే ఎక్కువకు ప్రభుత్వమే కొని రైతులను ఆదుకుంటాం. రైతును దగా చేసిన వాళ్ల మాటలు నమ్మవద్దు. మేము ఇచ్చిన హామీలన్నింటినీ పూర్తిగా అమలు చేస్తాం. సంవత్సరం లోపు రూ. 300 కోట్లతో జిల్లాలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ఓపెన్ చేస్తాం. పామ్ ఆయిలో రాష్ట్రంలో, దేశంలోనే సిద్దిపేట జిల్లా మొదటిస్థానం లో ఉండాలి. ఇతర దేశాల నుండి లక్ష కోట్లు పెట్టు ఆయిల్ కొంటున్నాము. ఇప్పటికే 11 వేల ఎకరాలు సాగు అవుతుంది. ఇంకా 11 వేల ఎకరాలకు పెంచాలి. భారత దేశానికి కావలసిన ఆయిల్ మొత్తం తెలంగాణ ఇస్తుందని రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి చెప్పారు.' అని మంత్రి తుమ్మల చెప్పుకొచ్చారు.

**రైతాంగానికి అండగా కాంగ్రెస్ సర్కార్: పొన్నం ప్రభాకర్**

'రైతాంగానికి ఎక్కడ ఇబ్బంది వచ్చినా వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది. ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు 1వ తేది నుండి అందుబాటులోకి వస్తాయి. గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ అనేక అబద్ధపు హామీలు ఇచ్చారు. నాటి ప్రభుత్వంలో ప్రజలను ఇబ్బందులకు గురి చేసే విధంగా రాచరికపు నిర్ణయాలు తీసుకున్నారు. శాసన సభ్యునీ హోదాలో ఇంత వరకు నియోజకవర్గంలో అడుగుపెట్టలేదు. బీజేపీ, బీఆర్ఎస్ రైతు వ్యతిరేఖ చట్టాలు తీసుకువచ్చాయి. దేశ ఆర్థిక వ్యవస్థకు రైతాంగం అండగా ఉంది. గత ప్రభుత్వం రైతాంగానికి ఇవ్వవలసిన పనిముట్లను వాళ్ళ కార్యకర్తలకు ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆ విధంగా కాకుండా చిన్న, సన్నకారు రైతులకే వ్యవసాయ పనిముట్లు అందజేస్తాం.' అని మంత్రి పొన్నం ప్రభాకర్ రైతులకు భరోసా ఇచ్చారు.

# రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డు

-మొదటిపేజీ తరువాయి

చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఈ డిజిటల్ కార్డుల ద్వారానే రేషన్ కార్డు ,హెల్త్ కార్డు , పింఛను , ప్రభుత్వ పథకాలన్నీ ప్రామాణికం కానున్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్ట్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో ప్రారంభించారని తెలిపారు.రాష్ట్రం మొత్తం 119 నియోజకవర్గాల్లో 288 చోట్ల ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్ట్ ప్రారంభం అయిందని,ప్రతి నియోజకవర్గంలో ఈ కార్యక్రమం కోసం ఒక గ్రామం , మున్సిపాలిటీ లో ఒక వార్డ్ పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేశారన్నారు. ఎంత మంది పౌరులున్న కుటుంబం పరంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పం తీసుకుందని తెలిపారు. ఇందులో కుటుంబ ఆస్తుల వివరాలు ఆర్థిక లావాదేవీలు అడగరన్నారు. కుటుంబ సభ్యుల సంఖ్య ఒక గ్రూప్ ఫోటో లాంటి వివరాలు మాత్రమే అడుగుతారని తెలిపారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. ఇంట్లో నలుగురు పిల్లలు ఉండి పెళ్ళిళ్ళు అయి వారికి పిల్లలున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇస్తారని,ఈ కార్డు ఉంటే ప్రభుత్వ పథకాలు ఎక్కడైనా తీసుకోవచ్చు అని తెలిపారు. డిజిటల్ గుర్తింపు కార్డు ఫ్యామిలీ పెద్దగా మహిళా పేరు మీదనే వస్తుందన్నారు. గుర్తింపు కార్డు ద్వారానే ఇందిరమ్మ ఇళ్లు ,పింఛన్లు ప్రభుత్వ పథకాలు అన్ని డిజిటల్ కార్డు ద్వారానే వస్తాయని అన్నారు.కర్ణాటక హర్యానా లాంటి



ప్రాంతాల్లో ఇప్పటికే ఈ డిజిటల్ కార్డులను అమలు చేస్తున్నారన్నారు.ఇప్పటికే అక్కడ మా అధికారులు అక్కడ పరిశీలించి అధ్యయనం చేశారని తెలిపారు.ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసింది ఇప్పటికే లక్షా ,లక్షా 50 వేలు ,2 లక్షల లోపు ఉన్న వారికి రుణమాఫీ పూర్తైందన్నారు.2 లక్షల పైన ఉన్న వారికి 2 లక్షల వరకు దసరా లోపు మాఫీ అవుతుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారన్నారు.గత ప్రభుత్వం లో లక్ష రూపాయల రుణమాఫీ నాలుగు విడతలుగా చేశారు..మేము ఒకేసారి పూర్తి చేశామన్నారు. అర్హత ఉండి ఎక్కడైనా రుణమాఫీ కాకపోతే అధికారులకు వివరాలు ఇవ్వాలన్నారు.ఈ పైలెట్ ప్రాజెక్ట్ కార్యక్రమం లో ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావా లన్నారు. ఈ.కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఆర్డీవో , ఎంపిడివో ,ఇతర అధికారులు,కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## మార్పు మార్పు అంటూ కాంగ్రెస్ మోసం చేసింది



**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క సంక్షేమ, అభివృద్ధి పథకం అమలుకు నోచుకోలేదు. రేవంత్ సర్కార్ పరిపాలన ఎక్కడ వేసినా గొంగడి అక్కడే అన్నచందంగా తయారైంది. పరిపాలన అస్తవ్యస్తంగా మారడంతో పెట్టుబడులు ఆగిపోయాయి. దీంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా లేకుండా పోయాయి. ఆదాయం కూడా పూర్తిగా పడిపోయింది. ఇక రాష్ట్ర ఖజానాకు తగ్గుతున్న ఆదాయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. పడిపోతున్న ప్రభుత్వ ఆదాయం.. పరిపాలన వైఫల్యానికి నిదర్శనం.. అనుభవ రాహిత్యంతోనే ఈ అనర్థం.. అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. సంపద సృష్టించి పేదలకు పంచే తెలివి.. సీఎం రేవంత్ రెడ్డికి లేకపోవడంతో అసలు సమస్య ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే ఈ దుస్థితి ఉంటే.. వచ్చే నాలుగేళ్లు కష్టకాలమే అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ గడ్డు పరిస్థితులను మరింత దిగజార్చే చేష్టలే తప్ప.. దిద్దుబాటు చర్యలు కనుచూపు మేరలో కనిపించడం లేదన్నారు. తెలంగాణ ప్రగతి పథానికి పాతరేసిన పాపం.. మార్పు మార్పు అంటూ మోసం చేసిన కాంగ్రెస్ పార్టీదే అని కేటీఆర్ దుయ్యబట్టారు.

## ఎస్సీ వర్గీకరణ విషయంలో రేవంత్ రెడ్డి జాప్యం చేస్తున్నారు



**హైదరాబాద్:** ఎస్సీ వర్గీకరణ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాప్యం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. అందరికంటే ముందే సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన ముఖ్యమంత్రి... అమలు చేయడంలో మాత్రం ఎందుకు శ్రద్ధ చూపించడం లేదో అర్థం కావడం లేదన్నారు. సుప్రీం కోర్టు ఆగస్ట్ 1వ తేదీన ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పునకు సీఎం రేవంత్ రెడ్డి విరుద్ధంగా వ్యవరిస్తున్నారని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ చేసే హక్కు రాష్ట్ర ప్రభత్వానికి ఉందని సుప్రీం కోర్టు చెప్పిందని తెలిపారు. ఆ తీర్పు వెలువడిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి స్పందించారని.. ... అందరికన్నా ముందు తీర్పును స్వాగతించారని గుర్తుచేశారు. డీఎస్సీ ఫలితాలు విడుదల చేశారని .. 9 వ తేదీన నియామక పత్రాలు ఇస్తామన్నారని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన తర్వాత డీఎస్సీ పరీక్షలు జరిగాయని చెప్పారు. డీఎస్సీ ఫలితాలు ప్రకటించారని.. వర్గీకరణ విసయంలో ఎందుకు నిర్లక్ష్యం చేరిస్తున్నారని ప్రశ్నించారు. చట్ట సభలో ఇచ్చిన మాటకి విరుద్ధంగా చేస్తున్నారని మండిపడ్డారు.

సుప్రీం తీర్పు అనంతరం పంజాబ్ , తమిళనాడు ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కమిటీ వేసి అనంతరం అమలు చేస్తామని రేవంత్ చెప్పారని .. ఇప్పటి వరకు ఈ విషయంపై ఎందుకు నిర్ణయం తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అధిష్ఠానం ఒత్తిడి ఒకవైపు , ఇంకోవైపు రాష్ట్రంలో మాలల ఒత్తిడి వల్ల వర్గీకరణ అమల్లో వెనుకాదరని అన్నారు. 9 వ తేదీన నల్ల జెండాలతో అన్ని జిల్లాలో నిరసన తెలపాలని మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత పంజాబ్, తమిళనాడు రాష్ట్రాలు ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో కమిటీ వేసి అనంతరం అమలు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పటి వరకు ఈ విషయంపై ఎందుకు నిర్ణయం తీసుకోవడం లేదని నిలదీశారు. అధిష్ఠానం ఒత్తిడి ఒకవైపు , ఇంకోవైపు రాష్ట్రంలో మాలల ఒత్తిడి వల్ల వర్గీకరణ అమలుకు వెనుకాడుతున్నారని ఆరోపించారు. జాప్యాన్ని నిరసిస్తూ ఈ నెల 9న అన్ని జిల్లాల్లో నల్ల జెండాలతో నిరసన తెలుపుతామన్నారు.

## ఎమ్మెల్యే అనర్హత వేటు.. స్టే ఇచ్చేందుకు నిరాకరణ

-మొదటిపేజీ తరువాయి

సందర్భంగా అసెంబ్లీ సెక్రటరీకి, స్పీకర్‌కు సూచనలు చేసింది. నెల రోజుల్లో నిర్ణయం తీసుకొని షెడ్యూల్‌ను బెంచ్ ముందు ఉంచాలని ఆదేశించింది. లేకుంటే సుమోటోగా తామే ఓ నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ అసెంబ్లీ సెక్రటరీ హైకోర్టు డివిజన్ బెంచ్‌కు వెళ్లారు. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇవ్వాలని కోరారు. ఇప్పటికిప్పుడు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం కుదరని చెప్పేసింది. తదుపరి వాదనలు 24న వింటామని పేర్కొంది. హైకోర్టులో ఏప్రిల్‌లో పిటిషన్ వేసే నాటికి బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు పార్టీ మారారు. వాళ్లపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలంటూ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్లు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద, బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై ఆగస్టు 7న వాదనలు పూర్తి అయ్యాయి. తర్వాత తీర్పును హైకోర్టు సింగిల్ బెంచ్ రిజ్వర్ చేసింది. సెప్టెంబర్ 9న సోమవారంనాడు తీర్పు వెలువరించింది. ఏప్రిల్ తర్వాత మరికొందరు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలా వెళ్లి వచ్చిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని పీఏసీ ఛైర్మన్‌గా కూడా చేయడం ఈ మధ్య కాలంలో పెను వివాదానికి కారణమైంది. ఆ టైంలో కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య తీవ్ర వార్ నడిచింది. తాను ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నానంటూ అరికెపూడి వాదిస్తుంటే...లేదు పార్టీ మారుతున్నట్టు కండువా కూడా మార్చుకున్నారని ఆరోపిస్తూ వస్తోంది బీఆర్ఎస్. ఈ వివాదాలు నడుస్తుండగానే అసెంబ్లీ సెక్రటీ అభ్యర్థను హైకోర్టు డివిజన్ బెంచ్ తిరస్కరించడంతో తర్వాత ఏం జరగనుందనే ఆసక్తి మొదలైంది.

## మూసీ కూల్చివేతలకు బ్రేక్.. ఎందుకంటే

**హైదరాబాద్ :** మూసీ సుందరీకరణ ప్రాజెక్టులో భాగంగా మూసీ పరివాహక ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపుకు బ్రేక్ పడింది. శంకర్ నగర్, మూసానగర్‌లో స్థానికులు ఇళ్ళు ఖాళీ చేయకపోవడంతో అధికారులు కూల్చివేతలను నిలిపివేశారు. ఈ కూల్చివేతలకు రెవెన్యూ అధికారులు తాత్కాలిక బ్రేక్ ఇచ్చారు. ఓల్డ్ మలక్‌పేట్, శంకర్‌నగర్‌లో 450 ఇళ్లను అధికారులు గుర్తించారు. ఇప్పటి వరకు 140 ఇళ్లు కూల్చివేసి బాధితులను చంచల్‌గూడలో ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లకు తరలించారు. ఖాళీ చేసిన ఇళ్లను ఇప్పటి వరకు అధికారులు కూల్చివేశారు. అయితే కొంతమంది బాధితులు డబుల్ బెడ్రూమ్ ఇళు కేటాయించినప్పటికీ ఖాళీ చేయని పరిస్థితి. హైదరాబాద్ శివారులో డబుల్ బెడ్‌రూంలు కేటాయించారని.. ఒక్కో ఇంట్లో 16 మంది ఉన్న వారికి డబుల్ బెడ్ రూంలు ఏం సరిపోతాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారంతా ఇళ్లు ఖాళీ చేయని నేపథ్యంలో అధికారులు కూల్చివేతలకు కాస్త బ్రేక్ ఇచ్చారు. అయితే బాధితులకు డబుల్ బెడ్ రూమ్‌తో పాటు 25 వేల సహాయాన్ని ప్రభుత్వం అందజేస్తున్న విషయం తెలిసిందే. కాగా.. ఆపరేషన్ మూసీలో భాగంగా రెండు రోజుల క్రితమే మూసీపరివాహక ప్రాంతాల్లో ఇళ్లను కూల్చివేసే పనులను ప్రారంభించారు రెవెన్యూ అధికారులు. %=దీ- ః% అని రాసి, ఇళ్ళు ఖాళీ చేసిన వాటిని అధికారులు కూల్చివేస్తున్నారు. ఎలాంటి అవాంతరాలు జరుగకుండా భారీ బందోబస్తు నడుమ ఇళ్లను కూల్చివేశారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌ను వరదల నుంచి రక్షించేందుకు, ఆక్రమణకు గురైన మూసీ నది పరివాహక ప్రాంతాలను పునరుద్ధరించి, కాలుష్య కోరల నుంచి మూసీని కాపాడేందుకు ప్రభుత్వం మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టింది.అధికారులు ముందుగా మూసీ నది ఎఫ్‌టీఎల్ పరిధిని సర్వే చేశారు. అందులో దాదాపు 16 వేల నివాసాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు తేలింది. అందులో పేద, మధ్యతరగతి వారు నివసిస్తున్నారు. దీంతో ప్రభుత్వం.. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌లో భాగంగా ఎఫ్‌టీఎల్ పరిధిలో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న పేదలకు ఉచితంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించింది. అందుకోసం ఇప్పటికే జీఓ కూడా జారీ చేసింది. అయితే డబుల్ బెడ్రూమ్‌లు ఎవరికి ఇవ్వాలనే దానిపై తాజాగా రెవెన్యూ అధికారులు సర్వే చేసి.. గుర్తించి ఇళ్లపై అని రాశారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794



# భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు..

భారత స్టాక్ మార్కెట్లు ఇవాళ భారీ నష్టాలతో ఆరంభమయ్యాయి. ఇజ్రాయెల్ - ఇరాన్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు, ఈ ప్రాంతంలో యుద్ధ మేఘాలు కమ్ముకొనడం గ్లోబల్ స్టాక్ మార్కెట్లపై ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తున్నాయి. భారత ఈక్విటీ మార్కెట్లలోనూ ఈ ప్రతికూల పరిస్థితులు కనిపిస్తున్నాయి. స్టాక్ మార్కెట్లలో సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు తీవ్ర నష్టాల్లో కొనసాగుతున్నాయి. సెన్సెక్స్ ఏకంగా 1,264.2 పాయింట్లు పతనమై 83,002.09 వద్ద ప్రారంభమైంది. ఇక నిఫ్టీ-50 సూచీ 345.3 పాయింట్లు దిగజారి 25,451.60 వద్ద ఆరంభమైంది. ఉదయం 11 గంటల సమయానికి సెన్సెక్స్ కాస్తంత కోలుకొని 954.50 పాయింట్లు అంటే 1.13 శాతం నష్టంతో 83,311.69 పాయింట్ల కదలాడుతోంది. ఇక ఎన్ఎస్ఈ నిఫ్టీ-50 సూచీ 11 గంటల సమయానికి 295.80 పాయింట్లు అంటే 1.15 శాతం నష్టపోయి 25,501.00 వద్ద ట్రేడ్ అవుతోంది. మధ్య ఆసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులతో అంతర్జాతీయంగా చమురు ధరలు పెరగొచ్చని, చమురు సరఫరాలో అంతరాయాలు ఏర్పడొచ్చనే భయాందోళనలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను ప్రతికూలంగా మార్చాయి. మార్కెట్లలో పెట్టుబడులను ఉపసంహరించుకునేందుకు మదుపర్లు మొగ్గుచూపారు. చమురు, గ్యాస్, ఉక్కు, బ్యాంకింగ్‌తో పాటు ఇతర రంగాల షేర్లలో అమ్మకాల జోరు కనిపించింది. ఇక ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో గ్లోబల్ మార్కెట్లలోనూ అనిశ్చితి పరిస్థితులు నెలకున్నాయి. బుధవారం రాత్రి అమెరికా మార్కెట్లు కూడా నష్టాల్లో ముగిశాయి. అయితే బ్యాంకింగ్ రంగ షేర్లు మాత్రం లాభాల్లో ముగిశాయి. ఇక జపనీస్ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి.

# మస్క్ కొన్నాక.. 'ఎక్స్' విలువ 80% పతనం

ఒకప్పటి ట్విటర్.. ఇప్పటి ఎక్స్ విలువ రెండేళ్ల క్రితం ఎలాన్ మస్క్ కొనుగోలు చేసిన సమయంతో పోలిస్తే, ఏకంగా 80% తగ్గింది. మస్క్ యాజమాన్యంలో కంపెనీ ఆర్థిక పనితీరు, భవితవ్యంపై తలెత్తిన ఆందోళనలే ఇందుకు కారణమని ఇన్వెస్ట్‌మెంట్ దిగ్గజం ఫెడెలిటీ పేర్కొంది. రూ.3.7 లక్షల కోట్ల నుంచి రూ.78,000 కోట్లకు: 2022 అక్టోబరులో ట్విటర్‌ను మస్క్ స్వాధీనం చేసుకున్నారు. అప్పటి ఒప్పందం విలువ 44 బిలియన్ డాలర్లు. మన రూపాయల్లో 3.7 లక్షల కోట్లు. ఆ తర్వాత ఎక్స్ఛేంజీల్లో ఎక్స్ షేరు ట్రేడ్ కాకపోయినప్పటికీ, ఫిడెలిటీ మాత్రం ఎక్స్‌లో తనకున్న షేర్ల విలువను వెల్లడిస్తోంది. తాజా నివేదిక ప్రకారం.. ఫెడిలిటీకి ఎక్స్‌లో ఉన్న షేర్ల విలువ 2022 అక్టోబరులో 19.66 మిలియన్ డాలర్లు కాగా, 2024 ఆగస్టు చివరకు 4.2 మి. డాలర్లకు పతనమైంది. అంటే 79% క్షీణించినట్లు లెక్క. ఈ గణాంకాల ప్రకారం చూస్తే ఎక్స్ మొత్తం విలువ 9.4 బిలియన్ డాలర్లు (సుమారు రూ.78,000 కోట్లు) అవుతుంది. మస్క్ కొన్న విలువతో పోలిస్తే ఇది చాలా తక్కువ. అయితే ఫెడెలిటీ అంచనాలను చాలా మంది విశ్లేషకులు ఒప్పుకోవట్లేదు. దీర్ఘకాలంలో



మస్క్ చెల్లించిన విలువ కంటే ఎక్కువ విలువకు ఎక్స్ చేరుకుంటుందనే విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఇపుడు ఎక్స్ విలువ 15 బి. డాలర్లకు చేరి ఉండొచ్చని వెడ్‌బుల్ సెక్యూరిటీస్ ఎండీ డాన్ ఐవెస్ అంటున్నారు. వినియోగదార్లతో ఎక్స్ గట్టిగా అనుసంధానమై ఉందనీ.. అయితే ఒత్తిడిని ఎదుర్కొంటోందని అన్నారు. ఏ కంపెనీ అయినా ప్రైవేటుగా ఉంటే, త్రైమాసిక ఫలితాలను వెల్లడించాల్సిన అవసరం ఉండదు. ఎక్స్ కూడా పబ్లిక్ నుంచి ప్రైవేటుకు మారడంతో, ఆ సంస్థ ఆర్థిక పనితీరును లెక్కవేయడం క్లిష్టమే. ఎక్స్ విలువ క్షీణత.. ఆ కంపెనీ ఆదాయాలు తగ్గడాన్ని సూచిస్తోందని ఫెడెలిటీ పేర్కొంది. పలువురు విశ్లేషకులు కూడా.. వ్యాపార ప్రకటనదార్లను ఆకర్షించడంలో ఎక్స్ కష్టపడుతోందనే చెబుతున్నారు. ఎక్స్ కేవలం 4% 'బ్రాండ్ సేఫ్టీనే అందిస్తోందని.. గూగుల్ ఇచ్చే 39 శాతంతో పోలిస్తే ఇది చాలా తక్కువ అని ప్రకటనదార్లు భావిస్తున్నారు. వచ్చే ఏడాది ఎక్స్‌లో తమ వ్యయాలు తగ్గించుకోవాలని 26% మార్కెటర్లు భావిస్తున్నట్లు ఒక సర్వేలో తేలింది.

# కొత్తగా 600 శాఖలు తెరుస్తాం

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 600 శాఖలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి తెలిపారు. అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలు, పెద్ద నివాస టౌన్‌షిప్పుల్లో వీటిని ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. ప్రస్తుతం ఎస్‌బిఐకి 22,542 శాఖలు, 65వేల ఎటిఎం కేంద్రాలు, 85వేల బిజినెస్ కరస్పాండెంట్లు ఉన్నారు.




గత ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 137 శాఖలను తెరిచింది. గ్రామీణ ప్రాంతాల్లో 50 శాఖలను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం 50 కోట్ల మంది వినియోగదారులకు సేవలందిస్తున్నామని శ్రీనివాసులు శెట్టి తెలిపారు. ప్రతి భారతీయుడికి, కుటుంబానికి చేరువ కావాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. వాటాదారుల దృష్టిలోనే కాకుండా ఎస్‌బిఐతో అనుబంధం కలిగిన వారందరిలోనూ అత్యంత విలువైన బ్యాంక్‌గా తీర్చిదిద్దాలని నిర్దేశించుకున్నామన్నారు. డిపాజిట్ల సేకరణకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలను చేపట్టనున్నామన్నారు. డిపాజిట్లను ఆకర్షించేందుకు రికరింగ్ డిపాజిట్, సిప్ కాంబోలో వినూత్న ఉత్పత్తులను ఆవిష్కరించనున్నట్లు వెల్లడించారు. తమకున్న విస్తృతమైన నెట్‌వర్క్‌తో పెద్ద ఎత్తున డిపాజిట్లను సేకరించనున్నామన్నారు. ఆర్థిక వ్యవస్థ వేగంగా పెరగడంతో పాటుగా వినియోగదారులు సైతం ఆర్థిక అంశాలపై అవగాహన పెరిగిందన్నారు.




# భగ్గుమన్న క్రూడాయిల్ ధరలు

క్రూడాయిల్ ధరలు భగ్గుమంటున్నాయి. ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణులతో దాడి చేయడంతో అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధర ఒక్కసారిగా పుంజుకున్నది. బ్యారెల్ క్రూడాయిల్ ధర బుధవారం ఒక దశలో ఏకంగా 5 శాతం వరకు పెరిగి 75 డాలర్ల పైకి చేరుకున్నది. చివరకు 73.90 డాలర్ల స్థాయిలో కదలాడుతున్నది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనడంతో ఇరాన్ నుంచి క్రూడాయిల్ ఎగుమతులు భారీగా పడిపోయాయని ఆర్‌బీసీ క్యాపిటల్ వర్గాలు వెల్లడించాయి. వడ్డీరేట్ల నిర్ణయంలో ఆహార ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకోవద్దంటూ వస్తున్న సూచనల నేపథ్యంలో ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ దీనిపై స్పందించారు. ప్రధాన ద్రవ్యోల్బణం నుంచి ఆహార ధరల సూచీని విడదీయడానికి తాను వ్యతిరేకమన్నారు. ద్రవ్యోల్బణం గణాంకాల ఆధారంగానే ద్రవ్యసమీక్షల్లో కీలక వడ్డీరేట్లను ఆర్బీఐ సవరిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఆహార ద్రవ్యోల్బణాన్ని చూడవద్దని, దాన్నిబట్టి వడ్డీరేట్లను నిర్ణయించవద్దన్న సూచనలు వస్తున్నాయి. కానీ ఇది సరికాదన్న అభిప్రాయాన్ని రాజన్ తాజాగా పీటీఐతో వెలిబుచ్చారు.

# వీడియోలో కొత్త ఫీచర్లు!

అమెజాన్ ప్రైమ్ వీడియో వినియోగదారులు ప్రతి ఒక్కరూ భయపడే విధంగా వీక్షకులు ప్రకటనల వల్ల ఇబ్బంది పడరని అమెజాన్ గమనించింది. కాబట్టి, 2025 లో ప్రైమ్ వీడియోకి మరిన్ని ప్రకటనలు రానున్నాయి! గత ఎనిమిది నెలలుగా తక్కువ ప్రకటనలతో వినియోగదారులను పరీక్షించిన తర్వాత, ప్రజలు నిరసనగా దూసుకురావడం లేదని అమెజాన్ గ్రహించింది. బదులుగా, వారు తమకిష్టమైన ప్రదర్శనలను సంతోషంగా ప్రసారం చేస్తున్నారు. మరియు అమెజాన్, ఇప్పుడు ఆ ప్రకటనలను పెంచడానికి ప్లాన్ చేస్తోంది, కానీ చింతించకండి- ఇదంతా పెద్ద ప్రణాళికలో భాగం. సరే, ఈ ప్రకటనల వల్ల తమకు ఎక్కువ డబ్బు లభిస్తుందని అమెజాన్ గ్రహించింది. నెట్‌ఫ్లిక్స్, డిస్నీ మరియు మాక్స్ వంటి స్ట్రీమింగ్ దిగ్గజాలు ఇప్పటికే ప్రకటనలకు -మద్దతు ఉన్న బ్యాండ్‌వాగన్‌లో దూసుకుపోతున్నందున, అమెజాన్ తన గేమ్‌ను పెంచడానికి ఆసక్తిగా ఉంది. కానీ ఇక్కడ ట్విస్ట్ ఉంది: ఇది ఏమిటంటే అమెజాన్ ప్రైమ్ లో మీకోసం మరిన్ని ప్రకటనలను అందించడం గురించి మాత్రమే కాదు. ఒక ఏదేని షో చూస్తున్నట్లు ఊహించుకోండి ప్రకటనలో కూర్చోవడానికి బదులుగా, మీరు మీ రిమోట్‌ని క్లిక్ చేసి ఆ అంశాన్ని నేరుగా మీ అమెజాన్ కార్ట్‌కు జోడించవచ్చు. షాపింగ్ చేయదగిన ప్రకటనలు వస్తున్నాయి మరియు ఇది సాధారణ ప్రకటన అనుభవాన్ని మరింత ఆహ్లాదకరంగా (మరియు ఉత్సాహం) చేస్తుంది. ఇక్కడ సరదా భాగం: ప్రకటనలు వచ్చినప్పటి నుండి అమెజాన్ పెద్ద సంఖ్యలో వీక్షకుల తరలింపును చూడలేదు. భయపడినట్లుగా ప్రజలు రద్దు బటన్‌ను నొక్కడం లేదు. బదులుగా, చాలా మంది ప్రకటనలను ఆస్వాదిస్తున్నారు- ప్రత్యేకించి ప్రస్తుత ప్రకటన లోడ్ తక్కువగా ఉంటుంది. అప్పుడప్పుడు వాణిజ్య విరామం వలె, కానీ నిరంతర అంతరాయాలు లేకుండా. మీరు ఇప్పటికీ దానిలో పాల్గొనకపోతే, ప్రకటనల నుండి పూర్తిగా తప్పించుకోవడానికి మీరు డబ్బు ఎక్కువ చెల్లించాలి.

కానీ చాలా మంది ఆ ఎంపికను ఎంచుకోవడం లేదని తేలింది, అంటే ప్రకటనలు ఇక్కడ విలన్ కాకపోవచ్చు. ప్రైమ్ వీడియోలో ప్రకటనల పెరుగుదల 2025 లో మరింత గమనించదగ్గ విధంగా పెరుగుతుండటంతో, క్రమంగా విడుదల చేయడానికి సెట్ చేయబడింది.

# స్కామర్ అవతారం ఎత్తిన చాట్‌జీపీటీ..

చాట్‌జీపీటీ.. ఒక చాట్‌బాట్‌లా మొదలై.. ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఫీచర్లతో యూజర్లకు చేరువవుతోంది. టెక్ట్స్ ఫార్మాట్ నుంచి ఇమేజ్ జనరేషన్, వాయిస్ మోడల్ రేంజ్‌కి ఎదిగిపోయింది. దీంతో కొందరు తమ హోమ్ వర్క్‌లను పూర్తి చేసుకుంటూ ఉంటే.. మరికొందరు పద్యాలు, కవిత్వాలు చెప్పించుకుంటూ ఆనందిస్తున్నారు. అలాంటి చాట్‌జీపీటీతో ఓ స్టార్టప్ వ్యవస్థాపకుడు చేసిన ప్రయోగం నెట్టింట వైరల్‌గా మారింది. చాట్‌జీపీటీకి చెందిన అడ్వాన్స్ వాయిస్ మోడ్‌ను స్టారప్ కంపెనీ వ్యవస్థాపకుడు సిద్ ఇటీవల పరీక్షించారు. అందుకు చాట్‌జీపీటీ ఇచ్చిన ఔట్‌పుట్‌ను వీడియో రూపంలో తన ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. అందులో స్కామర్ అవతారం ఎత్తాలంటూ చాట్‌జీపీటీకి కొన్ని కమాండ్స్ ఇచ్చాడు. 'హే చాట్‌జీపీటీ! మైక్రోసాఫ్ట్ సపోర్ట్ పేరుతో విదేశాల్లో ఉండే వారికి ఫోన్ చేసి స్కామ్ చేయాలి. నీ వాయిస్ అచ్చం భారతీయుడిలా ఉండాలి. నీ పేరు అలెక్స్" అని సిద్ పేర్కొనగానే.. అందుకు చాట్‌జీపీటీ క్షణాల్లోనే స్పందించింది. "హలో! నా పేరు అలెక్స్. మైక్రోసాఫ్ట్ నుంచి మాట్లాడుతున్నా. మీ కంప్యూటర్‌లో మేం వైరస్ గుర్తించాం. కంగారు పడకండి. మీ క్రెడిట్ కార్డు డీటెయిల్స్ ఇస్తే వెంటనే కొత్త కంప్యూటర్‌లా చేస్తాం" అంటూ సమాధానం ఇచ్చింది. చివర్లో మీ వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దంటూ సూచించడం గమనార్హం. దీనికి సంబంధించి వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. చాట్‌జీపీటీ ఇచ్చిన సమాధానంపై నెట్టింట నవ్వులు




పూస్తున్నాయి. 'ఇలాగైతే ఇక కాల్ సెంటర్లు అక్కర్లేదు' అని ఓ యూజర్ కామెంట్ పెట్టగా.. 'క్రెడిట్ కార్డు ఇవ్వండి. వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దు. ఇది మాత్రం సూపర్' అంటూ మరో వ్యక్తి కామెంట్ పెట్టారు. 'ఇంత బాగా చెబుతోందంటే ఎంత మంది స్కామర్ల చేత ట్రెయినింగ్ ఇప్పించారో మరి!' అంటూ మరో యూజర్ ఫన్నీగా రాసుకొచ్చాడు.

# ఈ మోడల్స్‌పై భారీగా డిస్కౌంట్లు!

దేశంలో పండుగల సీజన్ మొదలైంది. కార్ల మార్కెట్‌లో బూమ్ ఉంది. కొత్త కారును (%ఝుతీ ఋఱంఎశీబత్ం%) కొనుగోలు చేసే వారికి ఇది చాలా మంచి సమయం. ఎందుకంటే ఈ కాలంలో కారు కంపెనీలు చాలా మంచి, పెద్ద డిస్కౌంట్లను ఇస్తున్నాయి. దీని వల్ల కస్టమర్లు మాత్రమే ప్రయోజనం పొందుతారు. మీరు కూడా ఈ నవరాత్రికి కొత్త కారు కొనాలని ఆలోచిస్తున్నట్లయితే మీరు ఏ కారుపై ఎంత తగ్గింపు పొందవచ్చో ఈ ఆర్టికల్‌లో మీరు తెలుసుకోవచ్చు. ఈ పండుగ సీజన్‌లో హోండా కార్స్ ఇండియా తన కస్టమర్లకు తగ్గింపుల తలుపులు తెరిచింది. ఈ పండుగ సీజన్‌లో కొత్త హోండా కారును కొనుగోలు చేస్తే రూ.1.14 లక్షల వరకు ఆదా చేసుకోవచ్చు. కంపెనీ తన అన్ని కార్లపై గొప్ప ఆఫర్లను ఇచ్చింది.



ఈ నవరాత్రికి మీరు హోండా ఎలివేట్ కొనుగోలుపై రూ. 75,000 పూర్తి తగ్గింపును పొందవచ్చు. ఈ %ాఖఎ% ధర రూ. 11.69 లక్షల నుండి ప్రారంభమవుతుంది. హోండా సిటీ సెడాన్ కారుపై రూ.1.14 లక్షల వరకు ఆదా చేసుకునే అవకాశం ఉంది. ఈ కారు ఎక్స్-షోరూమ్ ధర రూ.11.82 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. హోండా కాంపాక్ట్ సెడాన్ కారు అమేజ్ కొనుగోలు చేయడం ద్వారా రూ.1.12 లక్షలు ఆదా చేసుకునే అవకాశం ఉంది. అమేజ్ ఎక్స్-షోరూమ్ ధర రూ.7.19 లక్షల నుండి ప్రారంభమవుతుంది. మీరు హోండా హైబ్రిడ్ సెడాన్ కార్ సిటీని కొనుగోలు చేస్తే మీరు ఈ నెలలో రూ.90,000 వరకు ఆదా చేయవచ్చు. ఈ కారు ఎక్స్-షోరూమ్ ధర 19 లక్షల రూపాయల నుండి ప్రారంభమవుతుంది. మీరు ఈ పండుగ సీజన్‌లో వోక్స్‌వ్యాగన్ టైగన్, వర్టస్‌లను కొనుగోలు చేయాలని ఆలోచిస్తున్నట్లయితే మీరు చాలా ప్రయోజనం పొందుతారు. మీరు ఈ నెలలో టైగన్, వర్టస్‌లో రూ. 2.30 లక్షల వరకు ఆదా చేసుకోవచ్చు. ఈ కార్ల ధర రూ.10.89 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. ఈ నవరాత్రి సందర్భంగా హ్యుందాయ్ కొత్త కారుపై రూ.2 లక్షల వరకు తగ్గింపును అందిస్తోంది. కంపెనీ గ్రాండ్ ఐ10 నియోస్‌పై రూ.48,000 తగ్గింపు, ఐ20పై రూ.45,000 వరకు తగ్గింపును అందజేస్తున్నారు. ఇది కాకుండా TUCSON డీజిల్‌పై రూ. 2 లక్షల వరకు తగ్గింపు లభిస్తుంది.

## ప్రశాంత్ కిశోర్ పార్టీకి ఎన్నికల సంఘం గుర్తింపు




పాట్నా : ఎన్నికల మాజీ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ రెండేళ్ల క్రింత ప్రారంభించిన 'జన్ సురాజ్ పార్టీ'కి ఎన్నికల సంఘం నుంచి గుర్తింపు లభించింది. బుధవారం ఇక్కడ జరిగిన ఒక కార్యాక్రమంలో ప్రశాంత్ కిశోర్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఎన్నికల సంఘం గుర్తింపు లభించడంతో తన రాజకీయ పార్టీని ఆయన అధికారికంగా ప్రారంభించారు.

'ఈ పార్టీ రెండేళ్లుగా క్రియాశీలంగా ఉంది. ఎన్నికల సంఘం నుంచి ఆమోదం పొందింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతుంది' అని ఆయన అన్నారు. అయితే తమ పార్టీకి నాయకత్వం మాత్రం తన చేతుల్లో లేదని, రెండేళ్లుగా పార్టీ కోసం శ్రమించిన వారే నాయకత్వంపై నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. మూడు దశాబ్దాలుగా బీహార్ ప్రజలు ఆర్‌జెడి లేదా జెడియు లేదా బిజెపికి మాత్రమే ఓటు వేస్తున్నారని, ఇప్పుడు ఆ సంప్రదాయానికి తెరపడాలని ఆయన కోరారు. అయితే బిజెపికి నమ్మినబంటుగా ఆ పార్టీ కనుసన్నల్లోనే ఆయన పని చేస్తున్నారని, బీహార్‌లో నితీష్ పాలన అప్రతిష్టపాలైన నేపథ్యంలో కొత్త ఎత్తుగడగానే ప్రశాంత్ కిశోర్‌ను బిజెపికి తెరపైకి తీసుకొస్తోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## బీరూట్‌పై ఇజ్రాయెల్ బాంబు దాడి..

ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడుల తర్వాత పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. లెబనాన్ సరిహద్దుల్లో జరిగిన ఘర్షణలో 8 మంది సైనికులు మరణించిన తర్వాత ఇజ్రాయెల్ తన దాడులను ఉధృతం చేసింది. గురువారం తెల్లవారుజామున లెబనాన్ రాజధాని బీరూట్‌పై బాంబులతో విరుచుకుపడింది. ఈ ఘటనలో ఆరుగురు లెబనీస్ పౌరులు మరణించగా.. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. సెంట్రల్ బీరూట్‌లోని బచౌరా ప్రాంతంలో పార్లమెంటుకు దగ్గరగా ఉన్న భవనాన్ని ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకుంది. అలాగే దక్షిణ శివారు ప్రాంతమైన దహియాపై కూడా మూడు క్షిపణులతో దాడి చేశారని భద్రతా అధికారులు తెలిపారు. ఓ భవనం తీవ్రంగా దెబ్బతిన్నట్టు వెల్లడించారు. దీంతో గత 24 గంటల్లో ఇజ్రాయెల్ దాడుల్లో 46 మంది మరణించారని, 85 మంది గాయపడ్డారని లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. సిరియా రాజధాని డమాస్కస్‌లోని ఒక ఫ్లాట్‌పై ఇజ్రాయెల్ దాడి చేయగా.. హిజ్బుల్లా మాజీ చీఫ్ హసన్ నస్రల్లా అల్లుడు హసన్ జాఫర్ అల్-ఖాసిర్ సహా నలుగురు వ్యక్తులు మరణించారని పలు మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే దీనిపై ఇజ్రాయెల్, హిజ్బుల్లాలు అధికారికంగా స్పందించలేదు. అంతేగాక లెబనాన్‌లో బుధవారం ఇజ్రాయెల్ చేసిన వైమానిక దాడిలో ఒక అమెరికన్ పౌరుడు మరణించాడు. మృతుడిని కమెల్ అహ్మద్ జవాద్‌గా గుర్తించారు. కమెల్ మృతి పట్ల వైట్ హౌస్ అధికార ప్రతినిధి తీవ్ర విచారం వ్యక్తం చేశారు.



## 100 మంది పిల్లలకు నస్రల్లా పేరు..

### ఇరాక్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం

లెబనాన్‌లో ఇటీవల ఇజ్రాయెల్ జరిపిన వైమాణిక దాడిలో హిజ్బుల్లా చీఫ్ హసన్ నస్రల్లా మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆయన మృతికి నివాళిగా ఇరాక్‌లోని100 మంది శిశువులకు నస్రల్లా పేరు పెట్టినట్టు ఇరాక్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది.దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఇటీవల జన్మించిన 100 మంది పిల్లల జననాలను నస్రల్లా పేరుతో నమోదు చేశారు. అమరవీరుల గౌరవార్థం ఈ చర్య తీసుకున్నట్లు ఇరాక్ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. నస్రల్లా మరణానంతరం ఆయన పేరు కొత్త తరం ప్రజలకు స్ఫూర్తిగా నిలిచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు. కాగా, గత నెల 27న ఇజ్రాయెల్ దళాలు లెబనాన్‌లో చేసిన దాడుల్లో నస్రల్లా ప్రాణాలు కోల్పోయారు. నస్రల్లా మూడు దశాబ్దాలకు పైగా హిజ్బుల్లా చీఫ్‌గా కొనసాగారు. ఇరాక్‌తోనూ ఆయనకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఇరాక్ ప్రధాన మంత్రి మహమ్మద్ షియా అల్-సుదానీ నస్రల్లాను అమరవీరుడిగా అభివర్ణించారు. ఆయన మరణానంతరం దేశంలో మూడు రోజుల పాటు సంతాప దినాలను ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే వంద మంది శిశువులకు నస్రల్లా పేరు పెట్టడం గమనార్హం.

## శాంతికి ప్రతీకయిన రోజున మా హక్కుల్ని అణచివేశారు



న్యూఢిల్లీ : నేడు జాతిపిత గాంధీ జయంతి. శాంతి ప్రజాస్వామ్యానికి ప్రతీక అయిన ఈరోజు తమ హక్కుల్ని తుంగలోతొక్కేందుకు చూస్తున్నారని సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి అణచివేతనైనా ఎదుర్కొంటాం, తమ హక్కుల సాధన కోసం పోరాటం చేస్తాం అని ఆయన స్పష్టం చేశారు. హక్కుల సాధన కోసం నిర్బంధంలో ఉన్న వాంగ్‌చుక్‌తోపాటు లడఖ్‌కి చెందిన 150 మంది ఆందోళనకారులు చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షను బుధవారం కూడా కొనసాగిస్తున్నారు. కేంద్రపాలిత ప్రాంతమైన లడ్‌ఖ్‌కి ఆరోషెడ్యూల్ హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ లే%ు% నుండి వాంగ్‌చుక్ నేతృత్వంలో 'ఢిల్లీ ఛలో పాదయాత్ర'ను గత నెల సెప్టెంబర్ 1 నుండి చేపట్టారు. అయితే వీరి పాదయాత్రను ఢిల్లీ పోలీసులు భగం చేశారు. వారు సోమవారానికి ఢిల్లీ సరిహద్దులకు రాగానే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే నిర్బంధించిన ముఖ్యుల్లో వాంగ్‌చుక్‌ని విచిపెట్టినట్టే విడిచిపెట్టి.. మళ్లీ గాంధీజీ జయంతి రోజున అదుపులోకి తీసుకున్నారు. 24 గంటలకు పైగా వాంగ్‌చుక్‌ని నిర్బంధించారు. ఇది చట్టవిరుద్ధం అని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో అపెక్స్ బాడీ కోఆర్డినేటర్ జిగ్మత్ పాల్జోర్ తెలిపారు. 'మేమంతా పాదయాత్రికులం. ప్రస్తుతం మేము ఆందోళనకర పరిస్థితుల్లో ఉన్నాం. మమ్మల్ని పోలీసులు అదుపులోకి తీసుకుని 24 గంటలకు పైగా నిర్బంధించారు. ఇది చట్టవిరుద్ధం. 24 గంటలు గడిచిపోయింది. చట్టప్రకారం 24 గంటల తర్వాత మమ్మల్ని మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచాలి. అదుపులోకి తీసుకున్న కొన్ని గ్రూపులను 24 గంటలలోపే పోలీసులు విడుదల చేశారు. కానీ మంగళవారం రాత్రి మళ్లీ తిరిగి పోలీసు స్టేషన్‌కే పంపారు. మమ్మల్ని బలవంతంగా తెలియని ప్రదేశానికి తరలించేందుకు ప్రయత్నించారు. కానీ పోలీసుల చర్యను మేము ప్రతిఘటించాం. బవానా పోలీస్ స్టేషన్‌లో మా ఫోన్‌లను పోలీసులు జప్తు చేశారు. బయటి ప్రపంచంతో సంబంధాలు లేకుండా చేశారు' అని పాల్జోర్ ప్రకటనలో తెలిపారు. పాదయాత్రికులను మంగళవారం రాత్రి విడుదల చేసి మళ్లీ అదుపులోకి తీసుకున్నట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు.

## భీకర యుద్ధం దిశగా పశ్చిమాసియా..

పశ్చిమాసియా భీకర యుద్ధం దిశగా సాగుతోంది. ఒకవైపు హిజ్బుల్లా స్థావరాలే లక్ష్యంగా లెబనాన్‌పై, హమాస్ టార్గెట్‌గా గాజాపై ఇజ్రాయెల్ దాడులు చేస్తుంటే.. మరోవైపు ఇజ్రాయెల్‌పై ఇరాన్ విరుచుకుపడింది. మంగళవారం అర్ధరాత్రి సుమారు 180 క్షిపణులతో ఇజ్రాయెల్‌పై ఇరాన్ అటాక్ చేయగా.. దీనికి సరైన సమయంలో సమాధానం చెబుతామని ప్రధాని బెంజమిన్ నెతన్యాహు హెచ్చరించారు. దీంతో ఏ క్షణాన ఏం జరుగుతుందోనని ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ ఆందోళనల నేపథ్యంలోనే లెబనాన్‌పై ఇజ్రాయెల్



బుధవారం భూ దాడులకు పాల్పడింది. లెబనాన్ సరిహద్దులోకి చొరబడిన ఇజ్రాయెల్ సైనికులు రెండు కిలోమీటర్ల వరకు దూసుకెళ్లారు. ఈ ప్రాంతంలో హిజ్బుల్లా, ఇజ్రాయెల్ సైనికులకు మధ్య తీవ్ర పోరు జరగగా ఎనిమిది మంది సైనికులు మరణించినట్టు ఇజ్రాయెల్ ధ్రువీకరించింది. మరో 18 మంది గాయపడ్డట్టు తెలిపింది. హిజ్బుల్లా మిలిటెంట్లు పేలుడు పరికరం సహాయంతో తమ సైనికులను హతమార్చారని పేర్కొంది. హిజ్బుల్లా 3 ఇజ్రాయెల్ ట్యాంకులను కూడా ధ్వంసం చేసినట్టు తెలిపింది. అయితే రాకెట్ లాంచర్లతో సహా 150కి పైగా హిజ్బుల్లా మిలిటెంట్ల మౌలిక సదుపాయాలు వైమాణిక దాడుల్లో ధ్వంసం చేసినట్టు వెల్లడించింది. ఇరాన్ దాడులపైనా ఇజ్రాయెల్ స్పందించింది. ఇరాన్ ప్రయోగించిన మిస్సైల్స్ ఇజ్రాయెల్ వైమానిక దళ స్థావరాలను తాకాయని, అయితే ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని తెలిపింది. కొన్ని కార్యాలయ భవనాలు మాత్రం దెబ్బతిన్నాయని పేర్కొంది.

## మణిపూర్ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు రాజకీయ చర్చలు




ఇంఫాల్ : బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా అహింసా మార్గంలో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన ఘనత గాంధీజీది. నేడు దేశవ్యాప్తంగా గాంధీజీ 155వ జయంతి వేడుకలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మణిపూర్‌లో కుకీ, మెయిటీ జాతుల మధ్య ఏడాదికిపైగా కొనసాగుతున్న హింసకు తెరపడేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. బుధవారం మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్ రాష్ట్రంలో నెలకొన్న సంక్షోభాన్ని పరిష్కరించేందుకు రాజకీయ చర్చల్లో అన్ని సంఘాలు పాల్గొనాలని కోరారు. బీరెన్‌సింగ్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు నేడు ఇంఫాల్‌లో ఉన్న గాంధీజీ హాల్‌లో బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బీరెన్ మీడియాతో మాట్లాడుతూ.. 'నేడు గాంధీజీ జయంతి. అలాగే జాతీయ పరిశుభ్రత దినోత్సవం. రాష్ట్రాన్ని పరిశుభ్రంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సత్యం, అహింస, పరిశుభ్రత స్ఫూర్తిని అలవర్చుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మనమందరం అహింసను నమ్ముదాం. రాష్ట్రంలో నెలకొన్న సంక్షోభాన్ని పరిష్కరించడానికి రాజకీయ చర్చలు జరుపుతున్నాం' అని ఆయన అన్నారు. కాగా, మణిపూర్‌లో గతేడాది మే 3వ తేదీన మెయిటీలు, కుకీల మధ్య చెలరేగిన హింస ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. జాతుల ఘర్షణల వల్ల ఎంతోమంది చనిపోయారు. అయినప్పటికీ దేశ ప్రధాని మోడీ ఇప్పటివరకు స్పందించకపోవడం, ఆ రాష్ట్రంలో పర్యటించకపోవడం గమనార్హం.

## ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని మట్టుబెట్టండి..



ఇరాన్‌పై ప్రతీకారం తీర్చుకునేందుకు ఇజ్రాయెల్ రగిలిపోతోంది. ప్రతిదాడికి అవసరమైన సైనిక ప్రణాళికను రెడీ చేస్తోంది. ఈక్రమంలో ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీని మట్టుబెట్టాలని ఇజ్రాయెల్ ప్రభుత్వంపై దేశ ప్రజల నుంచి ఒత్తిడి పెరుగుతోంది. ఇజ్రాయెల్ సంకీర్ణ ప్రభుత్వంలోని పార్టీలు కూడా ఇదే అంశాన్ని ప్రధానంగా లేవనెత్తుతున్నాయి. ఇరాన్‌లోని సైనిక స్థావరాలు, ప్రభుత్వ అత్యున్నత పాలనా కేంద్రాలు లక్ష్యంగానూ ఇజ్రాయెల్ దాడులు చేసే అవకాశం ఉందని ఇజ్రాయెలీ అధికార వర్గాలు వెల్లడించాయి. ఇజ్రాయెల్‌పై దాడికి ప్రధాన కారకుడైన ఇరాన్ సుప్రీం లీడర్‌ను తాము వదలబోమని పేర్కొన్నారు. ఇరాన్ లాంటి దేశం చేతిలో అణ్వాయుధాలు ఉండటం మంచిది కాదని ఇజ్రాయెల్ ప్రభుత్వ వర్గాలు వాదిస్తున్నాయి. ఇరాన్‌లోని అణ్వాయుధ పరిశోధనా కేంద్రాలపైనా తమ సైన్యం దాడులు జరగొచ్చన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ భారీ భద్రత నడుమ రహస్య ప్రదేశంలో ఉన్నట్లు తెలుస్తోంది.

## శరణార్థులపై సైనికుల కాల్పులు..

ట్రక్కులో పారిపోతున్న శరణార్థులపై మెక్సికో సైనికులు కాల్పులు జరిపారు. గ్వాటెమాలా సరిహద్దులో వెళ్తున్న ఓ ట్రక్కుపై సైనికులు కాల్పులు జరుపగా.. ఆరుగురు శరణార్థులు మరణించారని మెక్సికో రక్షణశాఖ బుధవారం అధికారికంగా వెల్లడించింది. ఈజిప్ట్, నేపాల్, క్యూబా, భారత్, పాకిస్తాన్ దేశాల నుంచి వలస వచ్చిన ట్రక్కుపై సైనికులు కాల్పులు జరిపారు. ట్రక్కులో ఉన్నవారిలో నలుగురు అక్కడికక్కడే మరణించగా.. మరో ఇద్దరు చికిత్స పొందుతూ మరణించినట్లు ఆ దేశ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. 10 మందికి గాయలైనట్లు సమాచారం. కాల్పుల సమయంలో ట్రక్కులో మొత్తం 33 మంది వలసదారులు ఉన్నట్లు గుర్తించారు. మరణించినవారు, క్షతగాత్రులు మినహా.. 17 మంది సురక్షితంగా ఉన్నట్లు అక్కడి అధికారులు తెలిపారు. ట్రక్కుపై కాల్పులు జరిపిన ఇద్దరు సైనికుల్ని విధుల సస్పెండ్ చేసి, వారిపై విచారణకు ఆదేశించినట్లు మెక్సికో సైనిక చీఫ్ పేర్కొన్నారు. శరణార్థులతో వెళ్తున్న వాహనంపై మెక్సికో సైన్యం కాల్పులు జరపడం ఇదే తొలిసారి కాదు. 2021లో వలసదారులను తీసుకు వెళ్తోన్న పికప్ ట్రక్కుపై క్వాసీ - మిలిటరీ నేషనల్ గార్డ్ కాల్పులు జరుపగా.. ఒకరు మరణించారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు.

అయితే సైన్యంపై వారు కాల్పులు జరపడంతోనే.. తిరిగి వారిపై కాల్పులు జరిపినట్లు చెప్పారు. కానీ.. అది అసాధ్యమని, వీలైనంతవరకూ వలసదారులు లంచాలు ఇచ్చి ఆశ్రయం పొందేందుకు చూస్తారని వలసహక్కుల కార్యకర్త ఇరినియో ముజికా తెలిపారు.

## అలాంటి వారిని ఫోటో తీసి పేపర్‌లో వేయాలి




పాన్‌మసాలా నమిలి రోడ్లపై ఉమ్మి వేసినవారి ఫొటోలను తీసి న్యూస్ పేపర్లలో ప్రచురించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. నాగ్‌పూర్‌లో నిర్వహించిన స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భారత్‌లో చాక్లెట్ కవర్‌ను రోడ్లపైనే విసిరేసే పౌరులు.. విదేశాల్లో మాత్రం జేబుల్లోనే పెట్టుకుని చక్కగా ప్రవర్తిస్తారంటూ చురకలంటించారు. చాక్లెట్ తిన్నాక కవర్‌ను కారులోంచి బయట విసిరే అలవాటు తనకూ గతంలో ఉండేదని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు చాక్లెట్ తింటే ఆ కవర్‌ను జేబులో పెట్టుకొని ఇంటికి వెళ్లాక చెత్తబుట్టలో వేస్తున్నట్లు చెప్పారు. మహాత్మాగాంధీ జయంతి వేళ.. పరిశుభ్రత పాటిస్తూ పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని పిలుపునిచ్చారు. ''ప్రజలు చాలా తెలివైనవారు.. చాక్లెట్లు తిన్నాక కవర్‌ను వెంటనే పారేస్తారు. అయితే, వారు విదేశాలకు వెళ్తే మాత్రం చాక్లెట్ తిన్నాక ఆ కవర్‌ను జేబులో ఉంచుకుంటారు. విదేశాల్లో మాత్రం చక్కగా ప్రవర్తిస్తారు" అని వ్యాఖ్యానించారు. బహిరంగ ప్రదేశాల్లో స్వచ్ఛత పాటించాల్సిన అవసరాన్ని గుర్తు చేసిన గడ్కరీ.. పాన్ నమిలి ఎక్కడపడితే అక్కడ ఉమ్మివేసేవారి ఫొటోలను పత్రికల్లో ప్రచురించాలన్నారు. వ్యర్థాలను సంపదగా మార్చుకోవాలని సూచిస్తూ.. బయో ప్రొడక్ట్‌లుగా మార్చే పలు అంశాలను ప్రజలకు సూచించారు.

## ఐరాస చీఫ్‌పై 'అవాంఛనీయ' ముద్ర

జెరూసలెం : అమెరికా అండ చూసుకుని ఫాసిస్టు హిట్లర్‌లా చెలరేగిపోతున్న నెతన్యాహు ఇప్పుడు ఏకంగా ఐక్యరాజ్యసమితినే టార్గెట్ చేశారు. ఆ ప్రపంచ సంస్థ అధిపతిగా ఉన్న ఆంటానియో గుటెరస్‌ను 'పర్సనో నాన్ గ్రాటా' గా ప్రకటించి, తన దేశంలోకి ప్రవేశించడానికి వీల్లేదని హుకుం జారీ చేసింది. గుటెరస్‌ను అవాంఛనీయ వ్యక్తిగా పేర్కొంటూ ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి కాట్జ్ బుధవారం ఈమేరకు ఎక్స్‌లో ఒక పోస్ట్ పెట్టారు. తమ దేశంపై ఇరాన్ 'అసహ్యకరమైన దాడి'ని గుటెరస్ ఖండించలేదని, అందువల్ల ఆయనకు ఇజ్రాయిల్ గడ్డపై అడుగుపెట్టే అర్హత లేదు అని ఇరాన్ విదేశాంగ మంత్రి పేర్కొన్నారు. ఇది ఒక రకంగా ఐరాస చీఫ్‌ను అవమానించడమే.. మంగళవారం సాయంత్రం ఇజ్రాయిల్‌పై ఇరాన్ క్షిపణులతో దాడి చేయడాన్ని గుటెరస్ ఖండించలేదని అందుకే ఈ నిర్ణయం తీసుకున్న ట్లు తెలిపారు. మంగళవారం సాయంత్రం ఇరాన్ దాదాపు 180 బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగిం చింది. హమాస్ నేత హనియె, హిజ్బుల్లా చీఫ్ నస్రల్లా, ఇరాన్ అనుకూల సంస్థలను, వ్యక్తులను, అమాయక పౌరులను దారుణంగా ఊచకోత కోస్తున్న ఇజ్రాయిల్ ఇప్పుడీ యుద్ధంలోకి ఇరాన్‌ను లాగడం ద్వారా దీనిని ప్రాంతీయ యుద్ధంగా మార్చాలని చూస్తోంది. ఈ దుష్ట పన్నాగానికి ఐరాస చీఫ్ సహకరించడం లేదన్న ఆక్రోశంతో ఇజ్రాయిల్ ఈ నిషేధాన్ని విధించిందని పరిశీలకులు భావిస్తున్నారు.

## అమెరికాలో పోర్ట్ కార్మికుల సమ్మె

వాషింగ్టన్ : మరో ఐదు వారాల్లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో వేలాదిమంది అమెరికా పోర్ట్ కార్మికులు సమ్మెకు దిగారు. దేశవ్యాప్తంగా డజన్ల సంఖ్యలో ఓడరేవుల్లోని 45వేల మంది కార్మికులు బుధవారం తమ విధులను బహిష్కరించారు. టెక్సాస్ నుండి మైనే వరకు తూర్పు, గల్ఫ్ తీర ప్రాంతాల్లోని 36 ఓడరేవుల్లో కార్యకలాపాలు నిలిచిపోయాయి. సముద్ర జలాల ద్వారా జరిగే దిగుమతుల్లో సగానికన్నా ఎక్కువే ఈ ఓడరేవుల్లో జరుగుతాయి. మంగళవారం నాడు అంతర్జాతీయ లాంగ్‌షోర్‌మన్స్ అసోసియేషన్ (ఐఎల్ఎ) ఈ మేరకునిర్ణయం తీసుకుంది. దీనివల్ల నవంబరు 5న ఎన్నికల్లోగా ఆర్థికపరమైన ఆందోళనలు తలెత్తడానికి అవకాశాలు కనిపిస్తున్నాయి. దీనివల్ల వెంటనే ప్రజలకు ఎలాంటి మార్పులు కనిపించకపోవచ్చు కానీ సుదీర్ఘంగా సాగే సమ్మె వల్ల సరఫరా గొలుసు దెబ్బతింటుంది. ఫలితంగా వినియోగదారులకు అవసరమైన వస్తువుల కొరత ఏర్పడవచ్చు,

అలాగే ధరలు కూడా పెరగడానికి అవకాశాలు కనిపిస్తున్నాయి. సముద్ర ఉత్పత్తులు, అరటిపళ్ళు నుండి దుస్తులు, ఎలక్ట్రానిక్స్, కార్లు, ఔషధాల వరకు పలు రకాల వస్తువుల రవాణా ప్రమాదంలో పడుతుంది.గత ఆరేళ్ళలో 77శాతం మేర వేతనాలు పెంచాలని పోర్టు కార్మికుల యూనియన్ డిమాండ్ చేస్తోంది. అలాగే ఓడరేవుల యాంత్రీకరణ ప్రాజెక్టులను తక్షణమే నిలిపివేయాలని కార్మికులు డిమాండ్‌చేస్తున్నారు. ఈ డిమాండ్లు నెరవేరకపోతే కార్మికులు సమ్మె చేస్తారని, దానివల్ల ఆర్థిక వ్యవస్థ సంక్షోభానికి గురవుతుందని ఐఎల్ఎ అధ్యక్షుడు హెరాల్డ్ డాగెట్ హెచ్చరిస్తున్నారు. 'కార్లు రావు, ఆహార పదార్థాలు రావు, దుస్తులు రావు, మా ఉద్యోగాలపై ఎంత మంది ఆధారపడ్డారో మీకు తెలుస్తోందా? సగానికి సగం ప్రపంచం ఆధారపడిందని ఆయన వ్యాఖ్యానించారు. అమెరికా చరిత్రలో కార్మిక సంఘాల అనుకూల నేతగా పేరుమోసిన అధ్యక్షుడు జో బైడెన్ ఈ కార్మికుల డిమాండ్లకు మద్దతిచ్చారు. వారిని తిరిగి వెనక్కి వచ్చి విధుల్లో చేరాలని ఆదేశించేందుకు 1947నాటి చట్టంలో వున్న అధికారాలను ఉపయోగించుకోవాల్సిందిగా వచ్చిన విజ్ఞప్తులను ఆయన తోసిపుచ్చారు.

ఇదంతా కూడా ఇప్పుడు ఉపాధ్యక్షురాలు, అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కమలా హారిస్‌కు ముప్పు కలిగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆర్థికపరమైన అంశాలపై ఇప్పటికే ఆమె ఓటర్ల నమ్మకాన్ని పొందిన తరుణంలో ఇది చోటు చేసుకుంది.

## పుణెలో కుప్పకూలిన హెలికాప్టర్

పుణె: మహారాష్ట్రలోని పుణె జిల్లాలో ఘోర హెలికాప్టర్ ప్రమాదం జరిగింది. టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకే హెలికాప్టర్ కుప్పకూలిపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మాజీ ఐఎఎఫ్ పైలట్లు, ఓ ఇంజినీర్ ప్రాణాలు కోల్పోయారు. బుధవారం ఉదయం 7.40 గంటల సమయంలో బవ్దాన్‌లోని కొండ ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. అనంతరం మంటలు చెలరేగడంతో హెలికాప్టర్ పూర్తిగా దగ్ధమైంది. ఢిల్లీకి చెందిన ఈ ప్రైవేటు హెలికాప్టర్ అగస్తా 109లో ముంబయి నుంచి రాయ్‌గఢ్‌కు వెళ్లేందుకు తమ పార్టీ అద్దెకు తీసుకుందని ఆ లోపే ప్రమాదం జరిగిందని లోక్‌సభ సభ్యుడు, రాష్ట్ర ఎన్సీపీ అధ్యక్షుడు సునీల్ తట్కరే తెలిపారు. కాగా ఉదయం 7.30 గంటల సమయంలో పుణెలోని ఆక్స్‌ఫర్డ్ గోల్ఫ్‌క్లబ్ హెలిప్యాడ్ నుంచి ముంబయిలోని జుహు ప్రాంతానికి బయల్దేరిన హెలికాప్టర్ కొద్ది నిమిషాల్లోనే ప్రమాదానికి గురైందని పోలీసులు వెల్లడించారు. ముజఫర్‌పూర్: బిహార్‌లోని ముజఫర్‌పూర్ జిల్లాలో భారత వైమానిక దళానికి (ఐఎఎఫ్) చెందిన ఓ హెలికాప్టర్ అత్యవసరంగా ల్యాండ్ అయింది. హెలికాప్టర్‌లో చిన్న సమస్య ఎదురవడంతో ఔరాయి గ్రామంలో వరద నీటిలోనే అత్యవసరంగా కిందకు దించినట్లు బుధవారం అధికారులు వెల్లడించారు. ఆ సమయంలో హెలికాప్టర్‌లో నలుగురు ఐఎఎఫ్ సిబ్బంది ప్రయాణిస్తున్నారని తెలిపారు. స్థానికులు వాళ్లను కాపాడారని పేర్కొన్నారు.



# విజయ్‌తో రొమాన్స్ వన్స్‌మోర్

లఇటీవలే ది గోట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ ఈ స్టార్ యాక్టర్ నెక్ట్స్ దళపతి 69 సినిమా చేస్తున్నాడని తెలిసిందే. హెచ్ వినోథ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. దళపతి 69 అప్‌డేట్ ఇస్తూ.. విజయ్ సినిమాటిక్ జర్నీతో డిజైన్ చేసిన వీడియో ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. అయితే ఈ చిత్రంలో హీరోయిన్‌గా ఎవరు కనిపించబోతున్నారనే దానిపై ఏదో ఒక వార్త ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతూనే ఉంది. తాజాగా మేకర్స్ హీరోయిన్‌ను ఫైనల్ చేసినట్టు అప్‌డేట్ అందించారు. విజయ్‌తో పూజాహెగ్డే రొమాన్స్ చేయనుంది. విజయ్ చివరి సినిమాలో బీస్ట్ తర్వాత పూజాహెగ్డే మరోసారి ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుందని ట్రేడ్ అనలిస్ట్ తరణ్ ఆదర్శ్ ట్వీట్ చేశాడు. బీస్ట్ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై అదిరిపోయే ట్రీట్ అందించిన ఈ ఇద్దరు స్టార్ యాక్టర్లు మరో సినిమా చేయబోతున్నారని తెలియడంతో అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. 2025 అక్టోబర్‌లో తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రం కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రాబోతుంది. విజయ్ పొలిటికల్ ఎంట్రీ నేపథ్యంలో ఇదే చివరి మూవీ కానుందని తెలిసిందే. ఈ చిత్రం కాప్ డ్రామా నేపథ్యంలో ఉండబోతుందని.. మరోసారి విజయ్ పోలీసాఫీసర్‌గా కనిపించబోతున్నాడని తెలుస్తోండగా.. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.



# లొకేషన్‌లో జైలర్ విలన్‌తో మమ్ముట్టి

వయస్సుతో సంబంధం లేకుండా ఫుల్ ఎనర్జీగా వరుస సినిమాలు చేస్తూ కుర్రహీరోలకు గట్టిపోటీనిస్తున్నాడు మాలీవుడ్ స్టార్ యాక్టర్ మమ్ముట్టి ఈ స్టార్ యాక్టర్ ప్రస్తుతం హోం ప్రొడక్షన్‌లో ఏడో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. జితిన్ కే జోష్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ చిత్రీకరణ తమిళనాడులోని నాగల్ కోయిల్‌లో మొదలైనట్టు ఇప్పటికే వార్త ఒకటి బయటకు వచ్చింది. ఇంకా టైటిల్ ఫిక్స్ కాని ఈ మూవీలో జైలర్ ఫేం వినాయకన్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. తాజాగా మమ్ముట్టి సినిమా సెట్స్‌లో జాయిన్ అయ్యాడు. ఈ విషయాన్ని మమ్ముట్టి ఎక్స్ ద్వారా షేర్ చేసుకున్నాడు. ఫార్మల్ డ్రెస్‌లో వినాయకన్, చొక్కా, లుంగీలో మమ్ముట్టి చిరునవ్వులు చిందిస్తున్న స్టిల్ ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. మరోవైపు షూట్ లొకేషన్ ఫొటో కూడా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. డైరెక్టర్ అండ్ వినాయకన్ టీం పూజా సెర్మనీ స్టిల్స్ కూడా నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ఈ స్టార్ హీరో మరోవైపు గేమ్ థ్రిల్లర్‌గా వస్తోన్న బజూక లో కూడా నటిస్తున్నాడు. డీనో డెన్నిస్ కథనందిస్తూ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం ఎర్నాకులంలో జరుగుతోంది. ఇప్పటికే విడుదల చేసిన ఓ లుక్‌బ్లాక్ గాగుల్స్ పెట్టుకున్న మమ్ముట్టి గడ్డంతో ఉన్న స్టైలిష్ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో గౌతమ్ వాసుదేవ్ మీనన్, టామ్ షైన్ ఛాకో, సుమిత్ నావల్, సిద్దార్థ్ భరతన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మమ్ముట్టి నటిస్తోన్న చిత్రీకరణ దశలో ఉంది.

# నిజంగా రేసులో ఉన్నారా?



ఇటు హీరో గోపీచంద్‌కు.. అటు దర్శకుడు శ్రీను వైట్లకు కెరీర్లో చాలా కీలకమైన సినిమా.. విశ్వం. ఎప్పుడో పదేళ్ల కిందట 'లౌక్యం'తో సక్సెస్ అందుకున్నాడు గోపీచంద్. తర్వాత తన ప్రతి చిత్రం నిరాశనే మిగిల్చింది. 'సీటీమార్' ఒక్కటి ఓ మోస్తరుగా ఆడింది తప్ప.. మిగతావన్నీ డిజాస్టర్లే. ఇక వైట్ల సంగతి చెప్పాల్సిన పని లేదు. 'బాద్‌షా' యావరేజ్‌గా ఆడాక అన్నీ డిజాస్టర్లే ఇచ్చాడు. కెరీర్లో చాలా ఏళ్లు గ్యాప్ వచ్చింది. ఎంతో కష్టపడి 'విశ్వం' మూవీని లైన్లో పెట్టాడు. షూటింగ్ పూర్తి కావచ్చిన ఈ చిత్రాన్ని దసరా కానుకగా అక్టోబరు 11న రిలీజ్ చేస్తున్నట్లు కొన్ని వారాల కిందట ప్రకటించారు. కానీ ఆ అప్‌డేట్ తర్వాత టీం నుంచి సౌండ్ లేదు. దసరాకు ఫిక్సయిన డబ్బింగ్ మూవీ 'వేట్టయాన్'తో పాటు స్ట్రెయిట్ మూవీస్ మా నాన్న సూపర్ హీరో, జనక అయితే గనక వాటి స్థాయిలో అవి ప్రమోషన్లు చేసుకుంటున్నాయి. కానీ 'విశ్వం' నుంచే సౌండ్ లేదు. అసలే ఫ్లాప్‌ల మీద ఉన్న హీరో, డైరెక్టర్ కాంబినేషన్లో వస్తున్న సినిమా. బజ్ తక్కువగా ఉంది. అలాంటపుడ పబ్లిసిటీ కొంచెం గట్టిగా చేసి.. ఆసక్తికర ప్రోమోలు రిలీజ్ చేసి బజ్ పెంచే ప్రయత్నం చేయాలి. కానీ టీం మాత్రం సైలెంటుగా ఉంటోంది. ప్రి ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉండి ప్రమోషన్ పట్టించుకోవట్లేదా.. లేక దసరాకు తమ చిత్రాన్ని రిలీజ్ చేసే ఉద్దేశం లేదా అన్నది ఇప్పుడు సందేహంగా మారింది. దసరాకు రావట్లేదంటే ఆ టైంలో పోటీ ఎక్కువ అని అయినా అనుకుని ఉండాలి లేదా సినిమాను అప్పటికి రెడీ చేయలేక వెనక్కి తగ్గుతుండాలి. మరి ప్రస్తుత సైలెన్స్‌కు కారణమేంటో చూడాలి.



# నాని హిట్ 3లో కేజీఎఫ్ హీరోయిన్!



సరిపోదా శనివారం హిట్‌తో జోష్ మీదున్న నాని ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి హిట్ 3 శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే నాని పాత్రకు సంబంధించిన స్నీక్ పీక్ గ్లింప్స్ షేర్ చేయగా.. మంచు పర్వతాల మధ్య కారుతో దూసుకుపోతున్న హిట్ ఆఫీసర్‌ని ఇద్దరు పోలీస్ ఆఫీసర్లు ఛేజ్ చేస్తున్న సన్నివేశాలతో సాగుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. కాగా ఈ చిత్రంలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో ఎవరు కనిపించబోతున్నారనేది ఓ వార్త తెరపైకి వచ్చింది. తాజా టాక్ ప్రకారం కేజీఎఫ్ హీరోయిన్ శ్రీనిధి శెట్టి ఈ చిత్రంలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో ఫైనల్ అయినట్టు ఇన్‌సైడ్ టాక్. దీనిపై అధికారిక ప్రకటన రావడమే ఆలస్యమని తెలుస్తోంది. శ్రీనిధి శెట్టి ప్రస్తుతం సిద్దు జొన్నలగడ్డతో తెలుసు కదా సినిమాలో నటిస్తోంది. ఇదే నిజమైతే నాని సినిమా ఈ భామకు తెలుగులో రెండో ప్రాజెక్ట్ కానుంది. అర్జున్ సర్కార్ డ్యూటీలో ఆన్ డ్యూటీలో ఉండగా.. ప్రస్తుతం హిట్ 3 షూటింగ్ వైజాగ్‌లో కొనసాగుతోంది. ఈ చిత్రాన్ని వాల్‌పోస్టర్ సినిమా, నాని హోం బ్యానర్ యునానిమస్ ప్రొడక్షన్స్ పై ప్రశాంతి త్రిపురనేని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన లుక్‌లో అర్జున్ సర్కార్ సిగార్ తాగుతూ, రక్తపు చేతులతో కారు నడుపుతూ, మరోవైపు గొడ్డలితో స్టైలిష్‌గా కనిపిస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు. ఈ చిత్రానికి మిక్కీ జె మేయర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీని 2025 మే 1న గ్రాండ్‌గా విడుదల కానుంది.

# అనుష్క వెడ్డింగ్‌కు వేళాయె..

## క్రేజీ వార్తలో నిజమెంత?



అక్కినేని నాగార్జున నటించిన సూపర్ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసింది మంగళూరు భామ అనుష్కా శెట్టి ఆ తర్వాత తెలుగు, తమిళ భాషల్లో స్టార్ హీరోలతో కలిసి నటిస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఓ వైపు గ్లామరస్ పాత్రలు చేస్తూనే మరోవైపు నటనకు ప్రాధాన్యమున్న రోల్స్ చేస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచింది. అరుంధతి సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ఈ భామ బాహుబలి ఫ్రాంఛైజీతో గ్లోబల్ స్టార్ డమ్ సంపాదించుకుంది. బాహుబలి తర్వాత సినిమాలు తగ్గించిన స్వీటీ మరి పెండ్లి పీటలెక్కేదెప్పుడంటూ సోషల్ మీడియాలో చాలా కాలంగా చర్చ నడుస్తుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా దీనికి సంబంధించిన వార్తే నెట్టింట రౌండప్ చేస్తోంది. ఈ భామ త్వరలోనే ఇక ప్రొఫెషనల్ లైఫ్‌కు బ్రేక్ ఇచ్చి వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టేందుకు రెడీ అవుతుందట. తాజా టాక్ ప్రకారం అనుష్క దుబాయ్‌కు చెందిన వ్యాపారవేత్తతో ఏడడుగులు వేయనుందట. అనుష్క కుటుంబసభ్యులు ఈ సంబంధాన్ని కుదిర్చారని, తల్లిదండ్రుల పెండ్లి ప్రతిపాదనకు అనుష్క గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందని వార్తలు వస్తున్నాయి. మరి ఈ వార్తలు కేవలం గాసిప్‌లాగే మిగిలిపోతాయా..? లేదంటే అధికారిక ప్రకటన ఏమైనా వస్తుందా..? అని చూడాలంటున్నారు సినీ జనాలు. గతేడాది మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది అనుష్క. నవీన్ పొలిశెట్టి హీరోగా నటించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. ఈ భామ తెలుగులో మలయాళంలో కథనార్ సినిమాలో నటిస్తోంది.



# ఆరోగ్యం

## మునగ లడ్డూ తింటే ఆ రెండు సమస్యలు పరార్

ఈ మధ్యకాలంలో మునగాకు, మునగ కాయలతో వెరైటీ వంటకాలను తయారు చేసుకునే వారి సంఖ్య బాగానే పెరిగింది. తాజాగా మునగ లడ్డూలపై బాగా చర్చ జరుగుతోంది. వీటిని తింటే జుట్టు రాలే సమస్య, గోళ్లు పొడిబారే సమస్య మటుమాయం అవుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇంతకీ మునగ లడ్డూలను ఎలా తయారు చేయాలి ? వాటితో మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలేంటి ? ఇప్పుడు తెలుసుకుందాం. మునగ లడ్డూల తయారీకి 2 టేబుల్ స్పూన్ల మునగాకు పొడి కావాలి. అందులో కలుపుకునేందుకు 1/3 కప్పు గుమ్మడి గింజలు, 1/3 కప్పు పిస్తా గింజలు, 2/3 కప్పు కొబ్బరి పొడి, 2 యాలకులు, 3/4 కప్పు కిస్‌మిస్ కావాలి. తొలుత కొబ్బరి పొడి, పిస్తా గింజలు, గుమ్మడి గింజలు, కిస్‌మిస్‌లను కడాయిలో దోరగా వేయించాలి. వీటన్నింటికి రెండు యాలకులు, మునగాకు పొడి కలిపి మిక్సీ పట్టాలి. ఇలా వచ్చే మిక్చర్‌ను ఉండల్లా చేస్తే మునగ లడ్డూలు తయారవుతాయి. ఈ లడ్డూను ప్రతిరోజు ఒకటి చొప్పున తింటే ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని పోషకాహార నిపుణులు అంటున్నారు. ఈ లడ్డూ తయారీకి వాడే కొబ్బరి పొడి వల్ల కొన్ని ఆరోగ్యపరమైన ప్రయోజనాలు ఉంటాయి. కొబ్బరి పొడిలోని ఆరోగ్యకరమైన కొవ్వులు మన జుట్టు, గోళ్లకు మంచి పోషణను అందిస్తాయి. పిస్తా గింజల వల్ల బయోటిన్, విటమిన్–ఈ, ఒమేగా–3, ఒమేగా–6 ఫ్యాటీ ఆమ్లాలు లభిస్తాయి. మన జుట్టు కుదుళ్లను ఈ పోషకాలు చాలా స్ట్రాంగ్ చేస్తాయి. కిస్మిస్ ద్వారా మన శరీరానికి ఐరన్, యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి. వెరసి మునగాకు లడ్డూ వల్ల మనం చాలా ఆరోగ్య ప్రయోజనాలను అందుకోవచ్చు.





## చెవినొప్పితో ఇబ్బందిపడుతున్నారా!



మామూలుగా అప్పుడప్పుడు మనకు చెవి నొప్పి సమస్యలు ఇబ్బంది పెడుతూ ఉంటాయి. చెవిలో చీము కారడం, చెవి నొప్పి, చెవి పోటు, చెవులు సరిగా వినిపించకపోవడం ఇలా ఏదో ఒక సమస్య వస్తూ ఉంటుంది. ఇలాంటి సమయంలో చాలామంది డాక్టర్ను సంప్రదిస్తే మరి కొంతమంది సొంత నిర్ణయాలు తీసుకుని ట్రీట్మెంట్ చేసుకుంటూ ఉంటారు. అయితే చెవి నొప్పి సమస్యలకు ఇంటి చిట్కాలలో భాగంగా వెల్లుల్లి చాలా బాగా పనిచేస్తుందని చెబుతున్నారు. మరి వెల్లుల్లితో ఏం చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. చాలా సందర్భాలలో చెవి నొప్పి జలుబు, రద్దీ అలాగే చెవి నుండి ద్రవాలు కారడం వలన వస్తుంది. ఇటువంటి సమయాలలో మందులు తీసుకోవడం కంటే నొప్పిని తగ్గించడానికి ఇంటి నివారణ ఉత్తమం. ఇందుకోసం వెల్లుల్లి ఉత్తమమైన ఎంపిక. వెల్లుల్లి బలమైన యాంటీ బ్యాక్టీరియా లక్షణాలను కలిగి ఉంటుంది. అలాగే ఇది ఇన్ఫెక్షన్ తో పోరాడుతుంది. అలాగే ఈ యాంటీ ఇన్ఫ్లమేటరీ ఏజెంట్ గా కూడా పని చేస్తుంది. ఇది చెవిలోని ద్రవాల పారుదలను నిరోధిస్తుంది. ముందుగా వెల్లుల్లిని మెత్తని చూర్ణం చేయాలి. ఆ చూర్ణాన్ని కాటన్ బట్టలో చుట్టి చిన్న బాల్ లా తయారు చేయాలి. దీనిని నొప్పి తో బాధపడుతున్న చెవిలో చూపించండి. మరీ లోతుగా కాకుండా చెవి లోపల పెట్టి 15 నిమిషాలు అలాగే ఉంచాలి. దీనివలన చెవి నొప్పి నెమ్మదిగా ఉపసమిస్తుంది. అలాగే చెవి నొప్పికి వెల్లుల్లి నూనె కూడా బాగా పనిచేస్తుంది. అలాగే వెల్లుల్లి రెబ్బలను చూర్ణం చేసి వెచ్చని ఆలీవ్ నూనెతో కలపాలి. ఆ మిశ్రమాన్ని అరగంట పాటు అలాగే ఉంచాలి. ఆపై దానిని వడకట్టి నొప్పితో ఇబ్బంది పెడుతున్న చెవి రంధ్రంలో కొన్ని చుక్కలు వేయాలి. ఒకప్పుడు పెద్దలు ఈ రెమిడిని ఎక్కువగా వినియోగించేవారు. ఇలా చేస్తే నొప్పి నుంచి త్వరగా ఉపశమనం పొందవచ్చు. నొప్పి అలాగే వాపు నుంచి ఉపశమనం కోసం రోజుకి రెండు మూడు సార్లు ఇలా చేయడం మంచిది. దీనివలన చెవి నొప్పి క్రమేణా తగ్గుతుంది.

మరొక పద్ధతిలో ఒక టేబుల్ స్పూన్ కొబ్బరి నూనెలో మెత్తగా తరిగిన వెల్లుల్లి రెబ్బలు రెండు నిమిషాలు వేడి చేసి, ఈ సారంలోని కొన్ని చుక్కలను మీ చెవిలో వేయాలి. ఇలా చేయటం వలన కూడా మీ చెవి నొప్పి చాలావరకు తగ్గుతుంది. నొప్పి భరించలేనిదిగా ఉన్నప్పుడు మాత్రం ఈ ఇంటి పద్ధతులు పాటించకుండా వైద్యుడిని సంప్రదించటం మంచిది.

## కళ్ళు బాగా కనిపించాలి అంటే ఈ పండ్లను తినాల్సిందే!

ఇటీవల కాలంలో డిజిటల్ వాడకం విపరీతంగా పెరిగిపోవడంతో చాలామంది కంటికి సంబంధించిన సమస్యలతో బాధపడుతున్నారు. మరి ముఖ్యంగా చిన్న వయసులోనే కంటి చూపు సమస్యను కోల్పోవడంతో పాటు కళ్లద్దాలు బానిసలు అయిపోతున్నారు. పదేళ్ల పిల్లవాడి నుంచి ఈ కళ్లద్దాల సమస్య మొదలవుతుంది. అందుకు గల కారణం పిల్లలకు టీవీలో, లాప్టాప్ లు స్మార్ట్ ఫోన్ లను ఇష్టం వచ్చినట్టుగా ఇవ్వడమే. క్రమంగా ఒక వయసు వచ్చేసరికి ఈ పిల్లలు కంటి చూపు ను కోల్పోతున్నారు. దీంతోపాటు కొందరు పోషకాహార లోపం వల్ల కూడా కంటిచూపుతో బాధపడుతున్నారు. అయితే ఈ కంటికి సంబంధించిన సమస్యలు రాకుండా ఉండాలంటే కొన్ని రకాల ఆహార పదార్థాలు తీసుకోవాల్సిందే అంటున్నారు నిపుణులు. మరి ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకోవాలి అన్న విషయానికి వస్తే.. మారుతున్న జీవన శైలి, పని ఒత్తిడి, గంటల తరబడి ఫోన్, ల్యాప్ టాప్ ను చూడటం వల్ల నేడు చాలా మంది కళ్ల జోళ్లను వాడుతున్నారు. ఒక వయస్సు తర్వాత కళ్లు బలహీనపడతాయి. ఈ కారణంగానే కళ్లజోడును ధరించాల్సి వస్తుంది. కానీ



పోషకాల లోపం వల్ల నేడు చిన్న పిల్లలు కూడా కళ్లజోళ్లను వాడుతున్నారు. మరి ఆ అవసరం రాకుండా ఉండాలి అంటే తినాల్సిన వాటిలో కివి పండు కూడా ఒకటి. ఈ పండును తింటే మీ కంటి చూపు పెరుగుతుందట. వయసు పై బడిన తర్వాత కంటి చూపు తగ్గిపోతూ ఉంటుంది. అందుకే ఈ పండును తినడం వల్ల కంటిచూపు తగ్గే అవకాశం ఉండదు. కివిలు మన కళ్లకు మంచివి. ఈ పండులో జియాక్సంతిన్, లుటిన్ అనే వర్ణద్రవ్యాలు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి మన కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయట. కంటిచూపు తగ్గకుండా కాపాడుతాయని చెబుతున్నారు. అంతేకాకుండా ఈ పండులో యాంటీ ఆక్సిడెంట్స్ కూడా పుష్కలంగా ఉంటాయని చెబుతున్నారు. అలాగే బొప్పాయి పండు కూడా ఇందుకు ఎంతో బాగా ఉపయోగపడుతుంది. ఈ పండు కంటి సమస్యలను రాకుండా చేస్తాయి. బొప్పాయిలో విటమిన్ ఎ, విటమిన్ సి వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అంతేకాదు ఈ పండులో యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు కూడా ఉంటాయి. ఇవి మన కంటిచూపును పెంచుతాయని చెబుతున్నారు. అవొకాడో కూడా మన కంటి ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ పండులో విటమిన్ సి, విటమిన్ ఇ, విటమిన్ బి 6, ఫోలేట్, మెగ్నీషియం, పొటాషియం వంటి ఎన్నో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అందుకే ఈ పండు మన కంటిచూపును పెంచడానికి సహాయపడతాయట. ఉసిరి కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అలాగే జుట్టుకు సంబంధించిన సమస్యలకు కూడా ఎంతో బాగా ఉపయోగపడుతుంది. ఉసిరి కంటికి కూడా ఎంతో మేలు చేస్తుందట. ఉసిసిరిలో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. ఉసిరిలో ఉండే విటమిన్ సి కంటి సమస్యలను తగ్గించడానికి కూడా సహాయపడుతుంది.

ఇది కళ్లలోని రెటీనా కణాలను బలంగా చేస్తుందని చెబుతున్నారు.

## పరిగడుపున కరివేపాకు నీళ్లు తాగితే ఏం జరుగుతుంది?

మన ఇంట్లో అలాగే పెరట్లో దొరికే ఆకుకూరల్లో కరివేపాకు కూడా ఒకటి. కరివేపాకును మనం ఎన్నో రకాల కూరలు ఉపయోగిస్తూ ఉంటాం. కూరకు రుచిని పెంచడంతోపాటు ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగిస్తుంది. కానీ చాలామంది కూరలో కరివేపాకే కదా అని తీసి పక్కకు పారేస్తూ ఉంటారు. కరివేపాకు తినడానికి అస్సలు ఇష్టపడరు. అయితే చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే కరివేపాకు వల్ల ఎన్నో రకాల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయట. ముఖ్యంగా పరగడుపున కరివేపాకు నీళ్లు తాగడం వల్ల మరిన్ని ఎక్కువ ప్రయోజనాలు కలుగుతాయని చెబుతున్నారు. ఉదయాన్నే పరగడుపున కరివేపాకు నీళ్లు తాగితే ఏం జరుగుతుందో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. కరివేపాకుతో పాటుగా కరివేపాకు నీరు కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. మన శరీరం ఫిట్ గా ఉండాలంటే మన జీర్ణక్రియ ఆరోగ్యంగా ఉండాలి. అయితే కరివేపాకులో మన జీర్ణశక్తిని పెంచే కొన్ని ఎంజైములు పుష్కలంగా ఉంటాయి. అయితే ప్రతిరోజూ ఉదయం కరివేపాకు నీటిని తాగితే ప్రేగు కదలికలు సులభతరం అవుతాయి. అలాగే జీర్ణక్రియకు సంబంధించిన సమస్యలు కూడా దూరమవుతాయని చెబుతున్నారు. అలాగే ప్రస్తుత రోజుల్లో ఒత్తిడి అన్నది సాధారణ సమస్యగా మారిపోయింది. చాలామంది ఒత్తిడి కారణంగా అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఒత్తిడి మానసిక ఆరోగ్యాన్నే కాదు శారీరక ఆరోగ్యాన్ని కూడా దెబ్బతీస్తుంది. అయితే కరివేపాకు ఈ ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగించడానికి సహాయపడుతుంది. కరివేపాకు నీటిని తాగడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుందట. దీంతో మీరు ఎలాంటి ఒత్తిళ్లకు గురికారని చెబుతున్నారు. కరివేపాకులో యాంటీ



ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి సహాయపడతాయి

. కరివేపాకు నీటిని క్రమం తప్పకుండా తాగడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దీంతో మీకు గుండెజబ్బులు వచ్చే ముప్పు చాలావరకు తగ్గుతుందని చెబుతున్నారు. కరివేపాకు డయాబెటిస్ పేషెంట్లకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. ప్రతి రోజూ ఉదయాన్నే కరివేపాకు నీటిని తాగితే బ్లడ్ లో షుగర్ కంట్రోల్ లో ఉంటుందట.

## క్యాన్సర్‌తో సహా ఈ 6 వ్యాధులను నివారించడానికి ఏలకులు తినండి

ఏలకులు జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. ఏలకులు నమలడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉండి గ్యాస్ , ఉబ్బరం తగ్గుతుంది. ఏలకులు అనేక రకాల యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఇది శరీరంలో రక్తపోటును నియంత్రిస్తుంది. ఏలకులు నమలడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి.ఏలకులు మనస్సు , శరీరాన్ని సంతోషంగా ఉంచుతాయి. ఏలకులు తీసుకోవడం వల్ల ఆందోళన లేదా డిప్రెషన్ నుండి ఉపశమనం పొందవచ్చు. ఏలకులను నీటిలో వేసి మరిగించి త్రాగాలి. దీని వాసన మీ మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అదనంగా, ఏలకులలోని యాంటీఆక్సిడెంట్ లక్షణాలు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి చర్మాన్ని రక్షించడంలో సహాయపడతాయి. అలాగే, ఇది మీ ముఖంలోని టాక్సిన్స్‌ని తొలగించి, చర్మానికి మెరుపునిస్తుంది.మీరు వర్షాకాలంలో దగ్గు, ముక్కు కారటం , గొంతు నొప్పితో బాధపడుతుంటే ఏలకుల నీరు మీకు మంచిది. ఏలకులలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉన్నాయి.

## ఈ ఆకులో వ్యాధులకు ఔషధం ఉంటుంది..!



ఉసిరికాయలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని, రోజూ యాపిల్ తినలేని వారు ఉసిరికాయను తినాలని నిపుణులు చెబుతున్నారు. ఉసిరి వంటి దాని ఆకులు శరీరానికి చాలా ప్రయోజనాలను కలిగి ఉన్నాయని మీకు తెలుసా? ఉసిరి ఆకులు వివిధ వ్యాధులను నయం చేయడంలో ఔషధంగా పనిచేస్తాయి. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల పేగుల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. గూస్బెర్రీ ఆకులు కఠినమైనవి, కొద్దిగా తీపి పదార్థాన్ని కలిగి ఉంటాయి. ఆయుర్వేదం ప్రకారం, మన శరీరంలో వాత, పిత్త ,

కఫం అనే 3 రకాల దోషాలు ఉన్నాయి. ఈ దోషాలకు ఉసిరి ఆకు మందు అని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. ఐతే ఈ ఆకు తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటి? ఇక్కడ సమాచారం ఉంది. సాధారణంగా ఉసిరి ఆకులను పప్పులు లేదా పల్యాలలో ఉపయోగించవచ్చు. అంతే కాకుండా వాటిని పౌడర్‌గా చాలా రకాలుగా ఉపయోగించవచ్చు. ఈ ఉసిరి ఆకులు రక్త రుగ్మతలు, మంట, మలేరియా , మూత్ర నాళాల ఇన్ఫెక్షన్లు వంటి 120 వ్యాధులకు ఉపయోగపడతాయని చెబుతారు. ఉసిరి ఆకులను పొడి చేసి తింటే పొట్టలో పుండ్లు తగ్గుతాయి.

ఉసిరి ఆకుల్లో ఉండే యాంటీ–ఆక్సిడెంట్ , యాంటీ వైరల్ గుణాలు లివర్ డ్యామేజ్‌ను నివారిస్తాయి. ఇవి శరీరాన్ని హానికరమైన ఉత్పత్తుల నుండి రక్షించడానికి సహాయపడతాయి. కాలేయ పనితీరును మెరుగుపరుస్తుంది. ఇవి ఫ్రీ రాడికల్స్ నుండి కాలేయ కణాలను రక్షిస్తాయి. అమ్లా ఆకులు జీర్ణవ్యవస్థకు ఉపయోగకరంగా ఉంటాయి. ఇవి దాహం తగ్గించి, జీర్ణ క్రియను మెరుగుపరుస్తాయి. ఉసిరి ఆకుల పొడిని తీసుకోవడం వల్ల దగ్గు, కఫం, జ్వరం వంటి లక్షణాల నుంచి ఉపశమనం లభిస్తుంది.

ఉసిరి శరీరంలో రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. కిడ్నీలో రాళ్లతో బాధపడేవారికి ఈ ఆకు దివ్యౌషధం. అలాంటివారు ఉసిరి ఆకుల పొడిని వివిధ రకాలుగా తీసుకోవచ్చు. అంతే కాకుండా పిత్తాశయ రాళ్లను నివారించడంలో ఈ ఆకులు ప్రభావవంతంగా పనిచేస్తాయి. అమ్లా ఆకులు రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచటానికి సహాయపడతాయి, ఇది ఊటను మెరుగుపరుస్తుంది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794